నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 19-1-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 138 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ములుగు జిల్లా ఏజెన్సీలో భారీ ఎన్‌కౌంటర్!

ములుగు, జనవరి 18::తెలంగాణ ములుగు జిల్లా ఏజెన్సీలో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్టు తెలుస్తోంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగినట్టు సమాచారం.

వెంకటాపురంమండలంలోని సరిహద్దు ప్రాంతంలోని కర్రిగుట్టల వద్ద ఈ ఎన్ కౌంటర్ జరిగినట్టు ప్రాథమికంగా సమాచారం . కాగా, ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తెలంగాణ సాయుధ బలగాలు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

జమ్ము కాశ్మీర్ లో భారీ మంచు తుపాను..
హిమపాతంలో చిక్కుకున్న 30 మందిని రక్షించిన సైన్యం..

న్యూఢిల్లీ, జనవరి 18:జమ్మూ, కాశ్మీర్‌లో మంచు తుపాను కారణంగా టూరిస్టులకు కష్టలు మొదలయ్యాయి. చౌకీబాల్-తంగ్‌ధర్ రహదారిలో తప్పిపోయిన 30 మంది పౌరులను సాయుధ దళాలు రక్షించాయి. భారీగా కురుస్తున్న మంచు తుపాను ఈ ప్రాంతాన్ని తాకడంతో జాతీయ రహదారిపై ఖూనీ నాలా, రాఓ హిల్ సమీపంలో ప్రయాణికుఉ మంచులో చిక్కుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. టూరిస్టులు తమ వాహనాల్లో చిక్కుకుపోయారనే సమాచారం ఎన్‌సి పాస్‌లోని దళాలకు చేరిన వెంటనే ఇండియన్ ఆర్మీ రెస్క్యూ బృందాలు,జనరల్ రిజర్వ్ ఇంజనీర్ ఫోర్స్ (జిఆర్ఇఎఫ్) బృందాలను పంపారు.

జంట హిమపాతాల కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ 14 మంది పౌరులను రక్షించి నీలంకు,16 మంది పౌరులను సాధన పాస్ అని కూడా పిలువబడే ఔఅ పాస్‌కు తీసుకువచ్చారని అధికారులు తెలిపారు. రక్షించబడిన పౌరులందరికీ రాత్రిపూట ఆహారం, వైద్యం, ఆశ్రయం కల్పించారు. రోడ్డు నుండి హిమపాతం, మంచు పెళ్లల క్లియరెన్స్ తర్వాత ఈ రోజు మధ్యాహ్నం పన్నెండు వాహనాలు తిరిగి వెళ్లాయి. కాగా ఈ రెస్క్యూ ఆపరేషన్ దాదాపు ఐదు నుండి ఆరు గంటలసేపు పట్టిందని అధికారులు తెలిపారు.

హైదరాబాద్ శివార్లలో మైనింగ్ జోన్ల అక్రమాలపై చెన్నై ఎన్జీటీ విచారణ

హైదరాబాద్, జనవరి 18:: నగర శివార్లలో మైనింగ్ జోన్ల అక్రమాలపై చెన్నై ఎన్జీటీ విచారిం చింది. తనిఖీలు చేయాలని రంగారెడ్డి, యాదాద్రి కలెక్టర్లకు ఎన్జీటీ ఆదేశించింది. అలాగే అక్రమ మైనింగ్ బాధితుల పిటిషన్‌పై ఎన్జీటీ విచారించింది. కేంద్ర పర్యవరణ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, టిపీసీబీ రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల కలెక్టర్లకు ఎన్జీటీ నోటీసులు జారీ చేసింది. అక్రమ తవ్వకాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఎన్జీటీ కోరింది. అక్రమ మైనింగ్ వల్ల పర్యావరణానికి కలిగిన హానిని అంచనా వేసేందుకు ఎన్జీటీ ధర్మాసనం సంయుక్త కమిటీ ఏర్పాటు చేసింది. కమిటిలో కేంద్ర పర్యవరణ శాఖ, తెలంగాణ మైనింగ్ శాఖ, టీపీసీబీ, రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఫిబ్రవరి 28 వరకు నివేదిక ఇవ్వాలని ఎన్జీటీ ఆదేశించింది. తదుపరి విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా వేసింది.

పంజాగుట్ట స్టీల్ బ్రిడ్జిని రేపు ప్రారంభించనున్న మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 18:: పంజాగుట్ట గ్రేవ్ యార్డుకు పాత ముఖద్వారాన్ని తొలగించి నూతనంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి వలన స్మశానవాటికకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగి పోతున్నాయి. పాత గేట్ నుండి హైటెన్షన్ విద్యుత్ పోల్ వరకు వెడల్పు చేసినందున నాగార్జున సర్కిల్ నుండి కేబీఆర్ పార్కు జంక్షన్ కు వెళ్లే వాహనాలు ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా నేరుగా వెళ్లవచ్చు. గ్రేవ్ యార్డుకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందితో పాటుగా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవడంతో జీహెచ్ఎంసీ శాశ్వత పరిష్కారం చేసేందుకు రూ.17 కోట్లను మంజూరు చేసి కేబుల్ బ్రిడ్జి, పాత గేట్ నుండి హెచ్.టి లైన్ వరకు రోడ్డు విస్తరించడం మూలంగా గతంలో ఏర్పడ్డ



ట్రాఫిక్ సమస్య తీరనున్నది.

హైదరాబాద్ నగరంలో మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంతో జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తున్నది. తద్వారా ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడమే కాకుండా ప్రజల అవసరాలు తీరుతున్నాయి. మొత్తం రోడ్డు విస్తీర్ణం 140 మీటర్లు కాగా అందులో అప్రోచ్ రిటర్నింగ్ వాల్ 57మీటర్లు, 9.6 మీటర్ల ప్లై ఓవర్ మొత్తం 46 స్టీల్ గ్రిడర్స్ ఏర్పాటు చేసి పనులను పూర్తి చేశారు. ఈ బ్రిడ్జిని బుధవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, శాసన సభ్యులు, ఎమ్మెల్సీ, ఎంపీలు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొననున్నారు.

తెలంగాణ పోలీస్ శాఖపై కరోనా పంజా

హైదరాబాద్, జనవరి 18:: తెలంగాణ పోలీస్ శాఖపై కరోనా పంజా విసిరింది. ఇప్పటివరకు 800 మంది పోలీసులకు కరోనా నిర్ధారణ అయింది. మంగళవారం నార్సింగి పీఎస్‌లో 20 మంది పోలీసులకు కరోనా వచ్చింది. కరోనా రావడంతో పీఎస్ బయటే నార్సింగి పోలీసులు ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అలాగే కమిషనరేట్లు, ఎస్పీ ఆఫీస్‌లకు సాధారణ వ్యక్తుల అనుమతిని నిరాకరించారు. అత్యవసరమైతే సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు వినియోగించుకుంటున్నారు. కరోనా కట్టడి చేసేందుకే పోలీసులు ఈ తరహా ఏర్పాట్లు చేశారు. ఇంటి దగ్గరకే పోలీస్ సేవలను అందిస్తున్నారు. ఫిర్యాదు దారులను పీఎస్‌లోకి కూడా అనుమతిం చడం లేదు. ఆన్‌లైన్ లేదా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తేనే స్వీకరిస్తామని పోలీసులు చెబుతున్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

అమరావతి, జనవరి 18:విజయవాడ సమీపంలోని ఆత్కూరులోని స్వర్ణభారతి ట్రస్ట్ ప్రాంగణంలో భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేద మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం కుట్టుమిషన్లు, గ్రామాల్లోని పేదల స్వయం ఉపాధిలో భాగంగా నిరుపేద చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ?. చేతన ఫౌండేషన్ సేవలను అభినందించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అభిలాషించారు. విదేశాల్లో ఉండి భారతదేశంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవి, రేణుక దంపతులను, ఉప్పుటూరి రాంచౌదరిని అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవి, ఫోర్ట్ లాండ్, యూఎస్ఏ, చేతన ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు ఉప్పుటూరి మహాలక్ష్మి, ముత్తినేని సురేష్, మోతుకూరి నారాయణ రావు, చంద్రకాని నవీన్, పాల్గొన్నారు.

బెస్ట్ టూరిజం విలేజ్‌గా భూదాన్ పోచంపల్లి.. అవార్డు అందించిన వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్..

హైదరాబాద్, జనవరి 18::'ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ' (జఔఝిూ) తొలిసారిగా నిర్వహించిన 'ఉత్తమ పర్యాటక గ్రామం' (బెస్ట్ టూరిజం విలేజ్) ప్రతిష్టాత్మక పోటీలో రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా 'భూదాన్ పోచంపల్లి' గ్రామం ఎంపికైంది. ప్రపంచవ్యాప్తంగా 75 దేశాల నుంచి 170 ప్రతిపాదనలు రాగా, మన దేశం నుంచి సిఫార్సు చేసిన మూడు గ్రామాల నుంచి భూదాన్ పోచంపల్లి గ్రామం 'ఉత్తమ పర్యాటక గ్రామం'గా ఎంపికై అరుదైన ఘనతను సాధించింది.

ఈ సందర్భంగా ప్రగతి భవన్ లో సోమవారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, టూరిజం శాఖ ఎండీ బి.మనోహర్ రావు సీఎం కేసీఆర్ ను కలిశారు. ఇందుకు సంబంధించి వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ సంస్థ జారీచేసిన గుర్తింపు పత్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారు అందుకున్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సీఎం సత్కరించారు. టూరిజం శాఖ అధికారులు చేసిన కృషిని సీఎం కేసీఆర్ అభినందించారు.

ప్రభుత్వ భూమిలో క్రయవిక్రయాలు చెల్లవు..!

-క్రయ విక్రయాలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు.

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, జనవరి 18 (నేటి నిజం ప్రతినిధి) దళితుల భూముల కబ్జా పేరిట ఒక పత్రిక లో ప్రచురితమైన కథనం పై జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ, 656 సర్వే నెంబర్ లో ఎటువంటి అన్యాక్రాంతం/ఆక్రమణలు లేవని తెలిపారు.

రెవెన్యూ యంత్రాంగం ఎవరికీ (ఔఅ) నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ జారీ చేయలేదని తెలిపారు. ఇతరులకు అమ్ముతున్నారన్న ఆరోపణలపై వాస్తవం లేదని రెవెన్యూ అధికారుల ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు.

ఇట్టి విషయమై జిల్లా మంత్రి హరీష్ రావు గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారిని విచారణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ప్రభుత్వ భూమిలో క్రయ, విక్రయాలు జరిగినట్లయితే,ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ భూములు అమ్మడం కొనడం చెల్లదని ,అమ్మినా, కొన్నా చట్టరీత్యా నేరమని, అట్టి భూమిని చట్ట ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబందితులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

తెలంగాణ డీహెచ్ శ్రీనివాసరావుకి కరోనా

హైదరాబాద్, జనవరి 18::తెలంగాణ డీహెచ్ శ్రీనివాసరావుకు కరోనా సోకింది. డీహెచ్ శ్రీనివాసరావుకు స్వల్ప లక్షణాలు ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు ఆయన ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ మేరకు అందరూ తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రూ మాస్క్ ని తప్పని సరిగా ధరించాలని సూచించారు. కరోనా ప్రభరిల్లుతోంది. సెలబ్రిటీల దగ్గర నుంచి సామాన్య జనం వరకు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. అందుకే అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

ఏపీ డిప్యూటీ సీఎంకి కరోనా

అమరావతి, జనవరి 18:సినీ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు ఈ మధ్య కాలంలో అధికంగా కరోనా బారిన పడుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కి కూడా కరోనా పాజిటీవ్ గా తేలింది. దాంతో ఆయన ఐసొలేషన్ లోకి వెళ్లిపోయారు. ఈ మేరకు తనని కలవడానికి ఎవరూ రావొద్దని తెలిపారు. రీసెంట్ గా తనని కలిసిన వారంతా కరోనా టెస్ట్ లని చేయించుకోవాలని సూచించారు. కాగా రీసెంట్ గాటీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా కూడా కరోనా బారిన పడ్డారు. తనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్టు ఆయన ట్విట్టర్ ద్వారా తెలిపారు. కరోనా టెస్ట్ చేయించుకోగా పాజిటివ్ గా నిర్ధారణ అయిందని ఆయన చెప్పారు. డాక్టర్ సలహా మేరకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నానని తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను కలిసిన వారు కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో అయిదుగురు మావోయిస్టులు మృతి..

కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

ఛత్తీస్‌ఘడ్, జనవరి 18: తెలంగాణ బోర్డర్లోని సుక్మా జిల్లాలో మంగళవారం ఉదయం రెండు వేర్వేరు చోట్ల ఎన్కౌంటర్లు జరిగాయి. మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళ సహా అయిదుగురు మావోయిస్టులు చనిపో యినట్టు పోలీసులు తెలిపారు. సుక్మా జిల్లాలో సుక్మా, దంతెవాడ, బస్తర్ ఏరియాలో జిల్లా రిజర్వ్ గార్డ్ (ఆఖీఉ)కి మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో మహిళా మావోయిస్టు చనిపోయారని, ఆమెపై 5 లక్షల రివార్డు ఉందని పోలీసు అధికారి తెలిపారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు అడవుల్లో తెల్లవారుజామున మావోయిస్టులకు, భద్రతా సిబ్బందికి మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి.

మావోయిస్టు అగ్రనేత సుధాకర్‌తో పాటు 40 మంది సాయుధ నక్సల్స్ కదలికలపై ఇన్‌పుట్‌లు అందడంతో పొరుగున ఉన్న తెలంగాణ పోలీసుల ప్రత్యేక యాంటీ నక్సల్ గ్రేహౌండ్స్ బృందం బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్), ములుగు (తెలంగాణ) జిల్లాల అటవీప్రాంతంలో యాంటీ నక్సల్స్ స్క్వాడ్ ఆపరేషన్ చేపట్టిందన ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్‌రాజ్ తెలిపారు. బీజాపూర్ నుండి డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (ఆఖీఉ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (అఖీఖఉ) సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆపరేషన్‌లో చేపట్టింది. "ఉదయం 7 గంటలకు, గ్రేహౌండ్స్ టీమ్ సెమల్గాడి గ్రామం (బీజాపూర్), పెనుగోలు గ్రామం (ములుగు) సమీపంలోని అడవిలో కాల్పులు జరిపింది. ఆ తర్వాత ఘటనా స్థలం నుండి నాలుగు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు, "అని అతను ఐజీ చెప్పారు. ఒక గ్రేహౌండ్స్ జవాన్‌కు గాయాలయ్యాయని, ఆ తర్వాత అతన్ని హెలికాప్టర్‌లో వరంగల్‌కు తరలించి ఆసుపత్రిలో చేర్చినట్లు ఐజీ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాజధానికి 450 కి.మీ దూరంలో ఉన్న ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు.

వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి దగ్గర ఉద్రిక్తత

వరంగల్, జనవరి 18:: ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి దగ్గర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆస్పత్రి ప్రహరీగోడను మార్కెటింగ్ అధికారులు కూల్చి వేస్తున్నారు. దీంతో వైద్య విద్యార్థులు అడ్డుకునేందుకు యత్నించారు. విద్యార్థులను పోలీసులు, కార్పొరేటర్లు, ఆస్పత్రి సూపరింటెండెంట్ విద్యార్థులను అడ్డుకున్నారు. ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఏడాది పూర్తి చేసుకున్న తెలంగాణ మహిళా కమిషన్

హైదరాబాద్, జనవరి 18:ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా కమిషన్ ఏడాది పూర్తిచేసుకుంది. ఈ మేరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీన ఉదయం 11గంటలకు మహిళా కమిషన్ కార్యాలయంలో జరిగే కార్యక్రమాలకు మహిళా, శిశు సంఓమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ హాజరు కానున్నారు.

ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు షహీన్ అఫ్రోజ్, కుమ్రఈశ్వరిబాయ్, కొమ్ము ఉమాదేవియాదవ్, గడ్డలా పద్మ, సుధాం లకిమి, కటారి రేవతిరావు తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా కమిషన్ వార్షిక నివేదికను సమర్పించడంతో పాటు కేలండర్ ఆవిష్కరించనున్నారు. వీటితో పాటు మహిళా సాధికారత పై కమిషన్ రూపొందించిన ప్రత్యేక పాటను ఆవిష్కరించనున్నారు.

సీఎస్ సోమేశ్‌కుమార్‌పై హైకోర్టు అసహనం

హైదరాబాద్, జనవరి 18:: కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వకపోవడంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. పోస్టింగ్ ఇవ్వకుండానే జీతాలు ఇస్తున్నారని పిటిషనర్ వాదనలు వినిపించారు. కౌంటర్ దాఖలు చేయనందుకు సీఎస్ సోమేశ్‌కుమార్‌పై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేయకుంటే మార్చి 14న హాజరుకావాలని ఆదేశించింది. పనిచేయించుకోకుండా జీతాలు ఇస్తే ప్రజాధనం వృధా అయినట్లేనని వ్యాఖ్యానించింది. అసలు వెయిటింగ్‌లో ఎంతమంది ఉన్నారని, ప్రభుత్వ చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. పిల్‌పై విచారణ మార్చి 14కు వాయిదా వేసింది.

నారంశెట్టి బాల సాహిత్య పీఠం

పార్వతీపురం - విజయనగరం 9490799203

అధ్యక్షులు: నారంశెట్టి ఉమామహేశ్వరరావు

బాలసాహిత్య కథల పోటీ ఫలితాలు

మేము నిర్వహించిన కథల పోటీకి ఉభయ తెలుగు రాష్ట్రాల రచయితల నుండే కాకుండా ఒడిశా, తమిళనాడు బీహార్, కర్ణాటక, మహారాష్ట్రల నుండి, అమెరికా, ఖతార్ దేశాల నుండి 150కి పైగా కథలు వచ్చాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఫలితాలను విడుదల చేస్తున్నాము.

- ప్రథమ బహుమతి: రాజు గారి ఏడు గడులు - బి.వి. పట్నాయక్ , పార్వతీపురం
- ద్వితీయ బహుమతి: ఒకరికి ఉపయోగం - ఐ. త్రిలోచనారాణి, సికింద్రాబాద్
- తృతీయ బహుమతి: గోరుముద్దలు- శ్రీమతి పి . వి. శేషారత్నం, విశాఖపట్టణం

ప్రోత్సాహక బహుమతులు :

నిర్ణయం - నన్న త్రినాథరావు, బార్డ , బీహార్
ఏ రోజు పాఠం ఆ రోజే -గరిమెళ్ళ వి. ఎస్. నాగేశ్వరరావు , విశాఖపట్టణం
ప్రేరణ - ఆదిత్య పట్నాయక్, భువనేశ్వర్
పొట్టి వీరయ్య - జ్యోతి సుంకరణం, విశాఖపట్టణం
టింకు - వాడి ఫ్రెండు- డా. డి.వి. జి. శంకరరావు, విజయనగరం
గోవిందు - గురివింద - జొన్నలగడ్డ మార్కండేయులు, హైదరాబాదు
అద్దమా - ఆన్ లైనా - వసుంధర , హైదరాబాదు
తగిన శాస్తి - కూచిమంచి నాగేంద్ర , జంగారెడ్డి గూడెం
అతిథి దేవోభవ - కె. వి. లక్ష్మణరావు , మానేపల్లి
సౌందర్యం- డా. ఎం. సుగుణారావు , విశాఖపట్టణం

ఉత్తమ కథలు (సంకలనంలో ప్రచురణకు ఎంపికైనవి):

విలువైన బహుమతి - దుర్గం ఖైతి, రాముని పట్ల, సిద్ధిపేట జిల్లా
రంగు రాళ్లు - డి. స్వర్ణశైలజ, విశాఖపట్టణం
మాయాలోకం - శశిరేఖా లక్ష్మణన్, చెన్నై
అసలైన ధర్మం - డా. ఎం. సుగుణారావు, విశాఖపట్టణం
పురివిప్పిన నెమళ్ళు -నల్లబాటి రాఘవేంద్రరావు, రామచంద్రపురం
గుణపాఠం - కామరాజు గడ్డ వాసవదత్త రమణ, హైదరాబాదు
ముద్రలు - పి.వి. శేషారత్నం, విశాఖపట్టణం
గజరాజుకే పట్టం -ఉయ్యూరు అనసూయ , తిరువూరు
కొండచిలువ - నామని సుజనాదేవి , కాజీపేట
మనసుబొమ్మ - వెంకట మణి ఈశ్వర్, సింహాచలం
జిమ్మీ నా ప్రాణం - కె. ఎల్. శైలజ, నెల్లూరు
కిచ్చు - నాదెళ్ల అనురాధ, విజయవాడ
మంచితనం - శ్రీ శేష కల్యాణి గుండమరాజు, కాలిఫోర్నియా

ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ బాలసాహితీవేత్తలు శ్రీ గంగిశెట్టి శివకుమార్(నెల్లూరు), శ్రీ డి. కె. చదువుల బాబు(ప్రొద్దుటూరు) గార్లకు ధన్యవాదాలు తెలుపుతున్నాము.

బహుమతి పొందిన రచయిత(త్రు)లకు మేము నిర్వహించబోయే సభలో బహుమతి ప్రదానం మరియు సత్కారం జరుపగలము. బహుమతి పొందిన కథలతో బాటు ఎంపిక చేసిన ఉత్తమ కథలను సంకలనంగా ప్రచురిస్తాము. ప్రచురించబడిన రచనలన్నింటికీ సముచిత పారితోషికం ఉంటుంది. సభ జరుగు తేదీ, వేదిక వివరాలను కరోనా ఒమిక్రాన్ హడావిడి సద్దుమణిగిన వెంటనే వీలైనంత త్వరలో తెలియపరుస్తాము.

విజేతలకు అభినందనలు! ఈ పోటీని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు!

గుడ్ల అమ్మాజి,
ప్రధాన కార్యదర్శి,
నారంశెట్టి బాలసాహిత్య పీఠం.

చరిత్రలో నేటినిజం

కం॥ క్షుద్రుల తెగటార్చెదీ -బల
భద్రుని సాధుశీలాలతి - పాత్రులౌనీ
ప్రియ్రమునా నటియింపగ-
రుద్రుడు - శకుదను గురియు -'పరుగు తోలు పవనే!!

(జనవరి 19 నటుడు వరుణ్‌తేజ్ పుట్టిన రోజు..)

-రాధశ్రీ

సెల్: 9494481210

భారత్‌లో అతి పెద్ద, అత్యంత వేగవంతమైన టీకా ఉద్యమం

(భారత్‌లో కరోనా టీకా ఉద్యమానికి 16 జనవరి 2022 నాటికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి కారుమబ్బులు కమ్ముకున్న వేళ ఆశాకిరణంగా ప్రజల శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించిన ప్రధాన అంశంగా 'కోవిడ్-19 వ్యాక్సినేషన్ డ్రైవ్' మాత్రమే అని మన అనుభవంలోకి వచ్చింది. ఏడాదిలో ఇండియా 156.76 కోట్ల కరోనా టీకాస్త్రం (86 శాతం కోవిషీల్డ్, 13 శాతం కోవాగ్జీన్ టీకాలు) ప్రయోగించడం ఓ అద్వితీయ విజయమని ప్రపంచ దేశాలు నివ్వెర పోవడం, అసూయపడడం, అనుకరించడం, ప్రస్తుతించడం చూస్తున్నాం. భారతదేశంలో 16 జనవరి 2021న కరోనా హెల్త్ వర్కర్లకు తొలిసారిగా టీకా కార్యక్రమం ప్రారంభమైంది. 02 ఫిబ్రవరి 2021న ఫ్రంట్‌లైన్ వర్కర్లకు, 60 ఏండ్లు దాటిన వారికి/ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 45 ఏండ్లు దాటిన వారికి 01 మార్చి 2021న, 45 ఏండ్లు దాటిన ప్రజలందరికీ 01 ఏప్రిల్ 2021న, 18 ఏండ్లు దాటిన యువతకు 01 మే 2021న, 21 జూన్ 2021న రెండవ డోసు ఉద్యమం, 15-18 ఏండ్ల కౌమార దశ యువతకు 03 జనవరి 2022న ప్రారంభించడం చూశాం. ఈ మహా టీకాయుధ ప్రయోగాన్ని సుసాధ్యం చేసిన డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య వర్కర్లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పాల్సిందే. భారత వయోజనుల్లో 93 శాతానికి పైగా కనీసం ఒక్క డోసు టీకాలు, 69.8 శాతానికి పైగా రెండు డోసుల వ్యాక్సీన్లను పొందడం సాకారమయ్యిందని తెలుస్తున్నది.

స్వదేశీ పరిజ్ఞానంతో ప్రతిష్టాత్మకంగా ఇండియాలో రూపొందించిన కొవాగ్జీన్ టీకాకు గుర్తుగా ఏడాది పూర్తి అయిన శుభ వేళ 16 జనవరి 2022న భారత ప్రభుత్వం తపాలా బిళ్లను కూడా విడుదల చేయడం ముదావహం. ప్రస్తుతం ఎన్నికలు జరగాల్సిన ఐదు రాష్ట్రాల్లో ముందస్తుగ చర్యల్లో భాగంగా పోలింగ్ సిబ్బంది, ఫ్రంట్‌లైన్/హెల్త్ వర్కర్లకు ఒమిక్రాన్ వ్యాప్తి నిరోధానికి 10 జనవరి 2022న ప్రారంభించారు. నేటి వరకు 76 కోట్ల మహిళలకు టీకాలు అందడం, 65 కోట్ల వయోజనుల్లో 70 శాతం మందికి రెండు డోసుల టీకాలు అందడం, 99 కోట్ల డోసులు గ్రామీణ కోవిడ్-19 టీకా కేంద్రాల ద్వారా అందించడం ఓ మహాద్భుతకార్యంగా వర్ణించవచ్చు. ట్రాన్స్-జెండర్ జనాభాకు 3.69 లక్షల డోసులు, 3 కోట్ల (15-17 ఏళ్ళ) కౌమార యువతకు, 6 లక్షల డోసులు కారాగారవాసులకు టీకా డోసులు అందాయి. ఈ ఉద్యమంలో 40 కోట్ల డోసులను గృహాల వద్దనే ఇవ్వడం ఓ విజయగాథ అని తెలుపవలసిందే.

01 ఏప్రిల్ 2021 వరకు 10 కోట్ల డోసులు, 25 జూన్ వరకు 25 కోట్ల డోసులు, 06 ఆగష్టు వరకు 50 కోట్ల డోసులు, 13 సెప్టెంబర్ నాటికి 75 కోట్ల డోసులు పూర్తి చేయడం ఓ వేగవంతంగా సాగిన ఉద్యమంగా ప్రపంచ దేశాలు నివ్వెరపోవడం జరుగుతోంది. ఇప్పటి వరకు 12 రాష్ట్రాలు/యూటీల్లో 100 శాతం, 26 రాష్ట్రాలు/యూటీల్లో 90 శాతం టీకా తొలి డోసులు ఇవ్వబడ్డాయి. దేశంలోని 7 రాష్ట్రాలు/యూటీల్లో 95 శాతం రెండు డోసులు పూర్తి చేయడం విశేషం. అగ్రరాజ్యాలు ఒమిక్రాన్ వేరియంట్ విజృంభనతో గజగజ వణుకుతున్న వేళ 138 కోట్ల జనాభా కలిగిన అఖండ భారత్‌లో కరోనా 3వ అల కట్టడి, ప్రజల సహకారం, టీకా ఉద్యమం, ఉత్పత్తిరంగాలు ఊపందుకోవడం, మరణాల రేటు అత్యల్పంగా ఉండడం, కరోనా క్రమశిక్షణలు పాటించడం, కరోనా వ్యాప్తి అదుపులో ఉండడం, వ్యాధినిరోధకశక్తి ప్రదర్శించడం ఓ మహాద్భుతమని ప్రపంచ దేశాలు నమ్మడం అతిశయోక్తి కాదు. నేడు 3వ ఒమిక్రాన్ అల పెరుగుతుందన్న వార్తలతో ప్రజలు మాస్కులను ధరిస్తూ, భౌతిక దూరాలను పాటిస్తూ, సానిటైజర్లను వాడుకుంటూ స్వీయ-నియంత్రణ పాటించారని, ప్రదర్శిస్తున్నారని నిపుణులు, దేశహిత పౌరులు కోరుకుంటున్నారు.

కాంగ్రాట్స్ టీం ఇండియా !
ఆల్ ది బెస్ట్ ఇండియన్స్ !

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఉద్యోగుల ఉసురు తీస్తోన్న జీవో నెం.317 - విజయశాంతి

హైదరాబాద్, జనవరి 18::జీవో నెం.317పై బిజెపి మహిళా నేత విజయశాంతి స్పందించారు. ఉద్యోగుల ఉసురు తీస్తున్నారని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. భర్తను ఓ జిల్లాకి, భార్యని మరో జిల్లాకి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆప్షన్ ప్రకారం బదిలీ చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని విజయశాంతి చెప్పారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు జీవో నెం.317కి చిక్కుకుని విల విల్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు నియంత పాలనను రానున్న ఎన్నికల్లో యావత్ తెలంగాణ ప్రజలు అంతమొందించడం ఖాయమని విజయశాంతి స్పష్టం చేశారు.

బదిలీల కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెట్టుకున్న ఆప్షన్లు, ఉద్యోగ సంఘాల ఆలోచనలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఇష్టానుసారం బదిలీలు చేపడుతోందని ఆరోపించారు. ఉద్యోగుల్లో సీనియర్, జూనియర్ అనే చీలిక తేవడమే కాకుండా, భర్తను ఓ జిల్లాకు, భార్యను మరో జిల్లాకు బదిలీ చేస్తూ ఆటలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఏంచేయాలో తెలియని ఉద్యోగులు తమ గోడు వెళ్లబోసుకునేందుకు ప్రగతిభవన్ ను ముట్టడిస్తే, పోలీసులు లారీలకు పనిచెబుతూ వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ అనాలోచిత తీరుతో ఇప్పటికే రాష్ట్రంలో తొమ్మిది మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని విజయశాంతి చెప్పారు. అయినప్పటికీ సీఎం కేసీఆర్ లో మార్పులేదని, ప్రాణాలు పోతే పోనీ బదిలీలు మాత్రం ఆగరాదంటూ అధికారులకు హుకుం జారీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంక్రాంతికి రూ.100కోట్ల మద్యం విక్రయాలు ...

రంగారెడ్డి, జనవరి 18:పండుగ పుణ్యమా అని వందకోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగాయని అబ్కారీశాఖ వెల్లడించింది. సంక్రాంతి సందర్భంగా గ్రేటర్ లో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో రూ. 55 కోట్ల మేరకు మద్యం అమ్మకాలు జరిగాయట. ఇక హైదరాబాద్ లో రూ. 25 కోట్లకు పైగా లిక్కర్ అమ్ముడయ్యింది. మేడ్చల్ జిల్లాలో రూ. 20 కోట్ల మేర అమ్మకాలు జరిగినట్లు అంచనా. సాధారణంగా దసరా, డిసెంబర్ 31 సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. సంక్రాంతి సందర్భంగా వరుస సెలవులు రావడంతో మద్యం ప్రియులు ఇలా పండగ చేసుకున్నారు.ఇదిలా ఉండగా, డిసెంబర్ 31.. ఏడాది చివరి రోజు 2021 సంవత్సరానికిగాను ముగింపు రోజు? ప్రతి ఏడాది డిసెంబర్ 31 అంటే ఖచ్చితంగా పార్టీ చేసుకోవాల్సిందే. పార్టీ అంటే మందు ఉండాల్సిందే. ఏటా అందుకే మద్యం అమ్మకాల్లో జోరు కనిపిస్తుంది. డిసెంబర్ 31న కూడా అదే జోరు కనిపించింది.

కరోనా ఆంక్షల కారణంగా మద్యం అమ్మకాలకు కొంత సమయం వరకే అనుమతి ఇచ్చినా.. తర్వాత దానిని పొడిగించారు. దీంతో డిసెంబర్ 31 ఏ బార్ లో చూసిన మందుబాబుల హడావుడి కనిపించింది. బార్ అండ్ రెస్టారెంట్లు కళ కళలాడాయి. ఏడాది మొత్తం రోజుల్లో ఏరోజు జరగని సేల్స్ డిసెంబర్ 31 నాడు జరిగాయి. డిసెంబర్ 31 ఒక్కరోజే రూ.171 కోట్ల మందు అమ్ముడుపోయిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది జరిగిన మద్యం అమ్మకాల వివరాలను ఎక్సైజ్ శాఖ విడుదల చేసింది. మొత్తం ఏడాదిలో జరిగిన అమ్మకాల కంటే గడిచిన ఐదు నెలల్లోనే ఎక్కువగా అమ్మకాలు జరిగాయి అని తెలిపింది. గడిచిన అన్ని నెలల్లో కంటే డిసెంబర్లోనే 3,435 కోట్ల లిక్కర్ సేల్ జరిగిందని పేర్కొంది. గతేడాది చివరి నెలలో 2,764 కోట్ల సేలింగ్ జరిగింది. గత ఏడాది మొత్తం 25,602 కోట్ల మందు అమ్ముడుపోయి ఉందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

అమరావతి, జనవరి 18:రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ ? జగదల్పూర్ జాతీయ రహదారిపై ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జి.కొండూరు మండలం మునగపాడు గ్రామానికి చెందిన గాదె రాజేశ్వరి (28) అనే వివాహిత స్కూటీపై పొందుగల నుంచి మునగపాడు వెళ్తుండగా గుర్రాజుపాలెం పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా

వస్తున్న ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె ఎడమకాలికి తీవ్ర గాయమైంది. కొండపల్లి నుంచి వస్తున్న ఎపి 16 టి.ఎల్ 0199 అనే నెంబర్ గల ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే స్పందించిన పోలీసులు ఆమెను పోలీసు వాహనంలో మైలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సూళ్లూరు పేట బాపూజీ కాలనీలో చోరీ

అమరావతి, జనవరి 18:సూళ్లూరు పేట బాపూజీ కాలనీలోని పఠాన్ రియాజ్ ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటనలో 10 సవర్ల బంగారం చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్ఐ రవిబాబు నెల్లూరు నుంచి క్లూస్ టీమ్ ను రప్పించారు. వేలిముద్రలు సేకరణ చేశారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్ఐ రవిబాబు వెల్లడించారు.

ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ కొత్త పునర్వవస్థీకరణ, పునరావాస విధానాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, జనవరి 18:బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నవరత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ గత ఆరు దశాబ్దాల పనితీరుతో భారతదేశ ఇంధన భద్రతకు భరోసా ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర బొగ్గు, గనులు మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. ఎన్ఎల్‌సీఐఎల్ గనుల ప్రాంతంలోని భూ యజమానులకు వర్తించేలా నూతన

పునర్వవస్థీకరణ ఉ పునరావాస విధానాన్ని (ఆర్ అండ్ ఆర్) మంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. బాధిత ప్రజలకు అందుబాటులో ఉన్న బహుళ ఎంపికలతో చాలా సౌకర్యవంతమైన పునరావాస విధానాన్ని రూపొందించడంలో ఎన్ఎల్‌సీఐఎల్ మరియు తమిళనాడు ప్రభుత్వాలు చేస్తున్న చర్యలను ప్రశంసిస్తూ బాధిత గ్రామస్తులకు న్యాయమైన, పారదర్శకనె ప్రక్రియ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్టుగా మంత్రి శ్రీ జోషి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు చాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కొత్త విధానంలో నిబంధనలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

స్కిల్ ఇండియా మిషన్ కింద యువతకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు తమిళనాడు ప్రభుత్వంతో ఎన్ఎల్‌సీఎల్ ఎంహోయూ కుదుర్చుకున్నట్లు శ్రీ జోషి సూచించారు. కొత్త ఆర్ఆర్ పాలసీ సుస్థిర జీవనోపాధికి మార్గం సుగమం చేస్తుందని మరియు ప్రతి గ్రామాన్ని ఆత్మ నిర్భర్‌గా మారుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్చువల్ విధానంలో మంత్రి ప్రసంగిస్తూ, బొగ్గు, గనులు మరియు రైల్వేల శాఖ సహాయ మంత్రి శ్రీ రావుసాహెబ్ పాటిల్ దన్వే మాట్లాడుతూ కొత్త విధానం గ్రామస్తులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా ఎన్ఎల్‌సీఐఎల్ ద్వారా ఇంధన ఉత్పత్తిని మరింత పెంచడానికి కూడా ఇది దారి తీస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం.ఆర్.కె.పన్నీర్ సెల్వం, కార్మిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సి.వి.గణేశన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామస్తులకు ప్రయోజనం చేకూర్చేలా కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎన్ఎల్‌సీఐఎల్‌ను కోరారు. స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, బొగ్గు మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, ఎన్ఎల్‌సీఎల్, గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సామాజిక బాధ్యత కలిగిన కార్పొరేట్ సంస్థగా

ఎన్ఎల్‌సీ వాటాదారుల సంక్షేమాన్ని పరిష్కరించడానికి చురుకైన చర్యలను చేపడుతోంది, ముఖ్యంగా ప్రభావితమైన ప్రజలను

పునర్వవస్థీకరణ ఉ పునరావాస కార్యక్రమాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపడుతోంది. సీఎస్ఆర్ పథకాలతో పాటు పలు నైపుణ్యాభివృద్ధి, నీటి వనరుల పెంపుదల వంటిఅనేక ఇతర చర్యలు వంటి సంక్షేమ కార్యక్రమాలను చేస్తోంది. ఎన్ఎల్‌సీఐఎల్

తమిళనాడులో 1956లో లిగ్నైట్ మైనింగ్ మరియు లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తిలో తన కార్యకలాపాలను ప్రారంభించింది.

ఆరు దశాబ్దాలకు పైగా కాలంలో, కంపెనీ బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, పునరుత్పాదక శక్తి ప్రధానంగా సోలార్ మరియు బొగ్గు గనుల తవ్వకాలుకూ విస్తరించింది. ఈ ప్రక్రియలో, కంపెనీ 50.60 ఎంటీపీఏ మైనింగ్ మరియు 6,061 మెగా వాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంతో భారత దేశ వ్యాప్తంగా ఉనికిని సాధించింది.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూనివర్సిటీలు మరియు కాలేజీల కోసం మేధో సంపత్తి హక్కులపై (ఐపిఆర్) ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహించింది

న్యూఢిల్లీ, జనవరి 18:యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఈరోజు విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఐకానిక్ వీక్‌లో భాగంగా మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్)పై విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలలకు ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యా శాఖ జాయింట్ సెక్రటరీ (ఐసీసీ అండ్ విఐజీ) శ్రీమతి నీతా ప్రసాద్, వాణిజ్య ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిబిఐఐటి ఉ సిజిపిడిటిఎం జాయింట్ సెక్రటరీ శ్రీ రాజేంద్ర రత్నూ మరియు యూజీసీ సెక్రటరీ ప్రొఫెసర్ రజనీష్ జైన్ ప్రారంభ సెషన్‌లో ప్రసంగించారు.

యూజీసీ సెక్రటరీ ప్రొఫెసర్. రజనీష్ జైన్ ఐపీఆర్ స్వాగత ప్రసంగం చేస్తూ.. దేశ ప్రతిష్టలో దాని ప్రాముఖ్యతను మరియు దేశం యొక్క జ్ఞాన సమూహాన్ని నిర్మించడంలో దాని ఔచిత్యాన్ని మరియు దాని చట్టపరమైన అంశాలను ప్రముఖంగా తెలియజేశారు. సృష్టికర్త మరియు ఆవిష్కర్తగా భారతదేశ స్థానం చారిత్రక అంశంపై ఆయన హైలెట్ చేశారు. ఐపీఆర్ గురించి అవగాహన కల్పించడంలో ఈ రోజు చర్చలు ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యా శాఖ జాయింట్ సెక్రటరీ (ఐసీసీ ఉ విఐజీ) శ్రీమతి నీతా ప్రసాద్ తన ప్రత్యేక ప్రసంగంలో ఆవిష్కరణ, పరిశోధన మరియు సృజనాత్మకతకు పునాదిగా మేధో సంపత్తి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దేశంలో బలమైన ఆవిష్కరణ మరియు ఐపీఆర్ సంస్కృతిని సృష్టించేందుకు భారతదేశంలో అవసరమైన చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు.

దాని ఫలితంగా సంబంధిత ఆవిష్కరణలు మరియు ఐపీ సంఖ్యలు గణనీయంగా పెరుగుపడతాయని వివరించారు. అయితే అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఐపీఆర్ పరంగా భారతదేశం చాలా దేశాల కంటే వెనుకబడి ఉంది. పేటెంట్ల దాఖలుపై విద్యార్థుల్లో అవగాహన లేకపోవడమే అందుకు కారణమని ఆమె వెల్లడించారు.

అక్టోబర్ 2020లో ఐపీ అక్షరాస్యత మరియు అవగాహన కోసం ప్రారంభించబడిన కపిల కార్యక్రమం, పేటెంట్ దాఖలు చేయడానికి రుసుము తగ్గింపు వంటి అంశాలలో ప్రభుత్వం యొక్క చొరవ గురించి ఆమె తెలియజేశారు.

భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా సంబంధిత ఐపీఆర్‌ల ద్వారా విజ్ఞానం మరియు ఆవిష్కరణలను ముందస్తుగా రక్షించడం ద్వారా ముందుకు వెళ్లే మార్గం అని సూచిస్తూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిబిఐఐటి ఉ సిజిపిడిటిఎం సంయుక్త కార్యదర్శి శ్రీ రాజేంద్ర రత్నూ ముఖ్యోపన్యాసం చేస్తూ.. కలిసి పనిచేయడం ద్వారా శక్తిని సినర్జీగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆటంకాలు కల్పించకుండా అందరూ సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళ మరియు సైన్స్ రెండింటిలోనూ ఆవిష్కరణ మరియు సృష్టిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మరియు సామూహిక సాంస్కృతిక వారసత్వాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

పరిశ్రమలు, విద్యాసంస్థలు మరియు ఐపీఆర్ రిజిస్ట్రీ మధ్య భాగస్వామ్యం ముఖ్యమైనదని ఆయన అన్నారు.ప్రారంభ సెషన్ తర్వాత ఐపీ రంగంలోని నిపుణులచే ప్రసంగించబడిన సాంకేతిక సెషన్ థీమ్‌పై అవలోకనాన్ని అందించింది.

పేటెంట్స్ ఉ డిజైన్స్ అసిస్టెంట్ కంట్రోలర్ డా. ఉషా రావు మేధో సంపత్తి హక్కుల స్థూలదృష్టిని సమర్పించారు.

ఐపీఆర్ యొక్క ఆవశ్యకత మరియు ప్రాముఖ్యత మరియు వివిధ రకాల ఐపీ మరియు వాటి పాలక సంస్థల గురించి ఆమె అంతర్దృష్టిని అందించారు. భారతదేశంలోని ఐపీఆర్ యొక్క వివిధ చట్టాలు మరియు నియమాలపై కూడా ఆమె అవగాహన కల్పించారు. పేటెంట్ ప్రక్రియలను దాఖలు చేసే వివిధ మార్గాలను కూడా ఆమె చర్చించారు.టెక్నికల్ రౌండ్‌కు మరో నిపుణులు అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ ఉ డిజైన్స్ శ్రీ సుఖదీప్ సింగ్ ఐపీఆర్ రంగంలో విద్యాసంస్థలకు సంబంధించిన వివిధ పథకాలు మరియు అధికారాలను ప్రస్తావించారు. యూనివర్శిటీలలో ఐపీ మేనేజ్‌మెంట్ సెల్‌ల స్థాపన, మాస్టర్ ట్రైనర్‌లను కలిగి ఉండటం మరియు టిఐఎన్‌సిలను స్థాపించడం వంటివి ముందుకు సాగుతాయని పేర్కొంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

బ్యాంకులో నగలు కొట్టేసేందుకు సూపర్ స్కెచ్..

ఒడిశా, జనవరి 17బ్యాంకులో నగదు, బంగారం కొట్టేసేందుకు ఓ బ్యాంకు మాజీ ఉద్యోగి గ్రేట్ స్కెచ్ వేశాడు. బ్యాంక్ క్లోజ్ చేసే టైమ్లో బ్యాంకులోనే ఉండిపోయాడు. అట్లా 1.6కిలోల బంగారు ఆభరణాలు దోచుకోవడానికి ప్లాన్ వేశాడు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్మీపూర్ బ్రాంచ్‌లో ఈ ఘటన జరిగింది. నిందితుడు, బ్యాంక్ కాంట్రాక్టు ఉద్యోగి అయిన శేఖర్ కులదీప్. 2014 ఆగస్టు 2020 మధ్య ఆఎ లక్ష్మీపూర్ మెసెంజర్‌గా పని చేస్తున్నాడు. ఇంతకుముందే ఫ్రాడ్ చేసినందుకు గతంలో మెసెంజర్ సర్వీస్ నుండి తీసేశారు.

అయితే నవంబర్ 2021లో బ్యాంక్ లాకర్ నుండి బంగారు ఆభరణాలు దొంగతనం జరిగినప్పటికీ అధికారులు గుర్తించలేదు. కాగా, తన లాకర్ నుండి ఆభరణాలు మిస్ అయ్యాయని ఒక కస్టమర్ తనకు తెలియజేయడంతో ఈ ఘటనకు సంబంధించి బ్రాంచ్ మేనేజర్ జనవరి 14న అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బ్యాంకు లాకర్‌లో 1.6 కిలోల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కోరాపుట్ పోలీసులు బ్యాంక్‌లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

విచారణలో బ్యాంకు మాజీ ఉద్యోగి శేఖర్ కులదీప్‌పై పోలీసులకు అనుమానం వచ్చింది. ఉద్యోగం నుంచి తొలగించిన తర్వాత కూడా అతడు బ్యాంకుకు నిత్యం వచ్చేవాడని వెల్లడైంది. అయితే, అతను గత ఒకటిన్నర నెలలుగా బ్యాంకుకు రావడం మానేశాడు. కోరాపుట్ ఎస్పీ వరుణ్ గుంటుపల్లి మాట్లాడుతూ.. కులదీప్ నవంబర్ 30వ తేదీ మధ్యాహ్నం ఏదో పని నిమిత్తం బ్యాంకులోకి ప్రవేశించాడు. ఎలాగోలా రాత్రంతా ఆవరణలో దాక్కున్నాడని తెలిపారు. "ఆ తర్వాత అతను బ్యాంకులోని కంప్యూటర్ సర్వర్ గదిలో దాక్కున్నాడు. బ్యాంకు గదిలో కులదీప్ ఉన్న విషయం తెలియక బ్యాంకు ఉద్యోగులు బ్యాంకింగ్ సమయం ముగిసిన తర్వాత రాత్రి 8 గంటలకు గేట్లకు తాళం వేశారు. రాత్రి, కులదీప్ రహస్య స్థావరం నుండి బయటకు వచ్చి ఎక్కడ తాళాలు ఉన్నాయో తెలుసుకుని స్ట్రాంగ్ రూమ్ లాకర్ కీ కోసం నేరుగా బ్రాంచ్ మేనేజర్ గదికి వెళ్లాడు. ఆ తర్వాత స్ట్రాంగ్‌రూమ్, లాకర్‌లోని 21 ప్యాకెట్లలో ఉంచిన బంగారు ఆభరణాలను తీసుకెళ్లి మళ్లీ బ్యాంకు టాయిలెట్‌లో దాచాడు. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు సాధారణ లావాదేవీల కోసం బ్యాంకు తెరిచిన తర్వాత అతను దొంగచాటుగా బయటికి వచ్చాడు, "అని ఎస్పీ వివరించారు.

ముఖ్యంగా శేఖర్‌కు బ్యాంకు లోపల ఉన్న ప్రతి స్థలం గురించి తెలుసు కాబట్టి అతను స్ట్రాంగ్ రూమ్ మరియు ఐరన్ సేఫ్ తాళాలను యాక్సెస్ చేయగలిగాడు. లాకర్‌ను ఈజీగా దోచుకున్నాడు.

నారాయణపట్న పోలీసు పరిధిలోని అతని స్వస్థలమైన బిక్రంపూర్ గ్రామం నుండి శేఖర్‌ను అరెస్టు చేయగా అతను తన నేరాన్ని అంగీకరించాడు. చోరీకి గురైన బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా రూ.2.95 లక్షల నగదు, రూ.1.1 లక్షలకు పైగా విలువైన గృహోపకరణాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసెంబరులో లక్ష్మీపూర్ ప్రాంతంలో భవన నిర్మాణానికి సుమారు రూ.4 లక్షలు పెట్టుబడి పెట్టాడు. భవనాన్ని కూడా స్వాధీనం చేసుకునే పనిలో పోలీసు అధికారులు ఉన్నారు.

వాసవి ట్రస్ట్ భవనం కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్తా విరాళం

హైదరాబాద్, జనవరి 18::బాలానగర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాను నాగోల్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా.. బాలానగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. హైదరాబాద్ లోని బాలానగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే వాసవి ట్రస్ట్ భవనం నిర్మాణం కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా ఒక లక్ష రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారం వెంకటేశం గుప్తా, గన్ను తిరుపతయ్య, పడకంటి శ్రీనివాస్, ముత్యం ప్రభాకర్, దారం సతీష్ గుప్తా, శివశంకర్, రవీందర్, బాలానగర్ ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్ డేటా వీక్'ని ప్రారంభించిన కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 18:స్మార్ట్ సిటీల్లో ఓపెన్ డేటా వినియోగం, ప్రోత్సహించి, పట్టణ ప్రాంతాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో కేంద్ర గృహ నిర్మాణం,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ' ఓపెన్ డేటా వీక్' కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. 2022 ఫిబ్రవరి నెలలో సూరత్ లో మంత్రిత్వ శాఖ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' లో భాగంగా స్మార్ట్ సిటీస్: స్మార్ట్ అర్బనైజేషన్' అనే అంశంపై సదస్సును నిర్వహించనున్నది. సదస్సు నిర్వహణకు సన్నాహకంగా ;ఓపెన్ డేటా' వినియోగాన్ని ఎక్కువ చేసే విధంగా 'ఓపెన్ డేటా వీక్'ని నిర్వహించాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 'ఓపెన్ డేటా వీక్' ను 2022 జనవరి 17 నుంచి 21 వ తేదీ వరకు నిర్వహిస్తారు.

కార్యక్రమంలో దేశం వివిధ ప్రాంతాలకు చెందిన 100 స్మార్ట్ నగరాలు పాల్గొంటాయి. ఓపెన్ డేటా పోర్టల్ లో కార్యక్రమంలో పాల్గొనే 100 స్మార్ట్ నగరాలు అధిక నాణ్యత కలిగిన డేటా సెట్లను, డేటా బ్లాగులను పొందుపరుస్తాయి. ప్రస్తుతం ఈ పోర్టల్ లో 3,800 కి పైగా డేటా సెట్లు, వివరణాత్మక 60 డేటా అంశాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని సంబంధిత వర్గాలు విశ్లేషించి తమ అవసరాలకు అనుగుణంగా చర్యలు అమలు చేసేందుకు అవకాశం కల్పించారు.

ఓపెన్ డేటా వినియోగం వల్ల సామర్థ్యం, పారదర్శకత, ఆవిష్కరణ అంశాల్లో కనిపించిన మెరుగుదల,

ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్‌గా జనరల్ మనోజ్ పాండే ..

న్యూఢిల్లీ, జనవరి 18:తదుపరి వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండేను నియమించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మనోజ్ పాండే ఇథియోపియా, ఎరిట్రియాలోని ఐక్యరాజ్యసమితి మిషన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. అతను క్రమశిక్షణ, సంక్షేమ విషయాలతో వ్యవహరించే ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ గా ఉన్నారు. జనవరి 31న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత లెఫ్టినెంట్ జనరల్ సీపీ మొహంతి స్థానంలో ఈయన నియమితులు కానున్నారు.

జనరల్ పాండే నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి, డిసెంబర్ 1982లో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ (ది బాంబే సాపర్స్)లో నియమితుడయ్యారు. అతను స్టాఫ్ కాలేజ్, కాంబెర్లీ (యునైటెడ్ కింగ్‌డమ్)లో పట్టభద్రుడు. ఆర్మీ వార్ కాలేజీలో హయ్యర్ కమాండ్ కోర్సుకు హాజరయ్యారు. తన 37 సంవత్సరాల విశిష్ట సేవలో పాండే ఆపరేషన్ విజయ్ , ఆపరేషన్ పరాక్రమ్‌లో పాల్గొన్నారు. జమ్మూ డ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి ఇంజనీర్ రెజిమెంట్, స్ట్రైక్ కార్ప్స్‌లో భాగంగా ఒక ఇంజనీర్ బ్రిగేడ్, నియంత్రణ రేఖ వెంబడి ఒక పదాతిదళ బ్రిగేడ్, పశ్చిమ లడఖ్‌లోని ఎత్తైన ప్రాంతంలో ఒక పర్వత విభాగం , ఒక కార్ప్స్ తో పాటు మోహరించబడ్డారు. లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఒంఅ) అలాగే ఈశాన్య ప్రాంతంలోని కౌంటర్ తిరుగుబాటు కార్యకలాపాల ప్రాంతంలో కూడా పనిచేశారు.

చిన్నారి పాలకోసం తల్లి ట్వీట్ - స్పందించిన రైల్వేశాఖ మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 18:ఈ మధ్యకాలంలో పలువురు రాజకీయనాయకులు సోషల్ మీడియాలో ఎంతో యాక్టీవ్ ఉంటూ పలు సమస్యల్ని పరిష్కరిస్తున్నారు. కాగా ఓ మహిళ తన బిడ్డకి పాలు కావాలని రైల్వే శాఖ మంత్రికి ట్వీట్ చేసింది. ఇది చూసి మంత్రి వెంటనే స్పందించారు. బిడ్డ ఆకలి తీర్చేలా తగ్గిన ఏర్పాట్లు చేశారు. 23నిమిషాల్లో ఆకలితో ఏడ్చే చంటిబిడ్డ ఆకలిని తీర్చింది రైల్వేశాఖ. ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్‌కు చెందిన అంజలీ తివారీ అనే మహిళ లోకమాన్య తిలక్ టెర్మినల్ నుంచి ఎల్‌టీటీ (12143) ట్రైన్ ఏసీ 3కోచ్‌లో ప్రయాణిస్తోంది. రైలు మధ్యాహ్నం 2.30 గంటలకు భీమ్‌సేన్ స్టేషన్‌కు చేరుతుండగా..ఆమె ఎనిమిది నెలల చంటిపాప ఆకలితో ఏడవడం ప్రారంభించింది. తల్లి ఎంత సముదాయించినా ఏడుపు ఆపలేదు. బిడ్డ ఆకలితో ఏడుస్తుంటే అంజలికి ఆమె కుటుంబ సభ్యులకు ఏం చేయాలో తెలియలేదు.

దీంతో 'పాప ఏడుస్తోందని.. పాలు కావాలంటూ' 2.52 గంటలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ట్వీట్ చేసింది. వెంటనే స్పందించిన మంత్రి పాపకు పాలు అందించేందుకు ఏర్పాటు చేయాలని రైల్వే సిబ్బందికి ఆదేశించారు. ట్వీట్ చేసిన సమయానికి అప్పటికే రైలు భీమ్‌సేన్ స్టేషన్ నుంచి బయలుదేరింది. ట్వీట్ చేసిన 23 నిమిషాల కాన్పూర్ సెంట్రల్ రైల్వేస్టేషన్‌లోని 9వ నంబర్ ప్లాట్‌ఫాంపైకి రైలు 15.15 గంటలకు చేరిన వెంటనే అప్పటికే పాలు పట్టుకుని ఎదురు చూస్తునన రైల్వే సిబ్బంది తల్లికి పాలు అందించారు. కాన్పూర్ డిప్యూటీ సీఎం హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సంతోష్ త్రిపాఠి చిన్నారికి పాలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. తన ట్వీట్ కు వెంటనే స్పందించి తన బిడ్డ ఆకలి తీర్చిన రైల్వేశాఖకు అంజలి కృతజ్ఞతలు తెలిపింది.

తమిళనాడులో దారుణం.. అమరావతి నదిలో ఆరుగురు విద్యార్థుల గల్లంతు..

తమిళనాడు.జనవరి 18: తమిళనాడులోని తిరుపూర్ జిల్లా ధరాపురంలో నదిలో ఆరుగురు విద్యార్థులు మునిగిపోయారు. అమరావతి నదిలో ఈతకు వెళ్లిన ఎనిమిది మందిలో ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. మృతుల్లో ఐదుగురు పాఠశాల విద్యార్థులు కాగా, ఆరో వ్యక్తి కళాశాల విద్యార్థి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

ఈ విద్యార్థుల బృందం దిండిగల్ జిల్లాలోని మంపరైలోని ఓ ఆలయానికి వెళ్లింది. తిరిగి వస్తుండగా నదిలో స్నానం చేసేందుకు ఆగారు. ఎనిమిది మందిలో ఆరుగురు యువకులు నీటిలో మునిగి మరణించగా మరో ఇద్దరిని స్థానికులు, అగ్నిమాపక, రెస్క్యూ సర్వీస్ సిబ్బంది రక్షించారు. మృతులను మోహన్, రంజిత్, శ్రీధర్, చక్రవర్మణి, అమీర్, యువన్ గా గుర్తించారు. ప్రాణాలతో బయటపడ్డ వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రైతులకు వెన్నుదన్నుగా నిలిచింది కేసీఆర్ సర్కార్ మాత్రమే

వరంగల్, జనవరి 18:: దేశంలో రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచింది కేసీఆర్ సర్కార్ మాత్రమేనని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులను ఆదుకుంటున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. అకాల వర్షాల వల్ల రైతులకు చేతికి వచ్చిన పంట దెబ్బతినడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో మంత్రి నిరంజన్ రెడ్డి, రైతుబంధు సమతి ప్రెసిడెంట్ పల్లా రాజేశ్వరరెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం జిల్లాలోని భూపాలపల్లి, మంథని, నర్సంపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి రైతులను పరామర్శించారు. పంటలను పరిశాలించారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు పెద్దయెత్తున పంటలను దెబ్బతీశాయన్నారు. రైతులు ఎదరూ ఆందోళన పడవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. దేశ పాలకుల అసంబద్ధ విధానాల వల్ల రైతులకు న్యాయం జరగడం లేదని అన్నారు. వ్యవసాయ విధానాలు లోప భూయిష్టంగా వున్నాయన్నారు. నష్టపోయిన రైతుల పంటల వివరాలు వ్యవసాయశాఖ అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సేకరిస్తారని చెప్పారు. పరిస్థితిని సీఎం కేసీఆర్ వివరించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పరకాల, నర్సంపేట, భూపాలపల్లి పరిధిలో ఎక్కువ పంట నష్టం జరిగిందన్నారు.

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ దావోస్ సమ్మిట్‌లో ప్రధాన మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 18:130 కోట్ల మంది భారతీయుల తరపున, ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ రోజు నేను మీతో మాట్లాడుతున్నప్పుడు, భారతదేశం మరొక కరోనా తరంగాన్ని జాగ్రత్తగా, అప్రమత్తంగా ఎదుర్కొంటోంది. సమాంతరంగా, భారతదేశం కూడా అనేక ఆశాజనక ఫలితాలతో ఆర్థిక రంగంలో ముందుకు సాగుతోంది. నేడు, భారతదేశం స్వాతంత్ర్యం పొందిన 75 సంవత్సరాల వేడుకల ఉత్సాహంతో పాటు కేవలం ఒక సంవత్సరంలోనే 160 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోస్‌లను అందించిన ఆత్మవిశ్వాసంతో నిండిపోయింది.

భారతదేశం వంటి బలమైన ప్రజాస్వామ్యం యావత్ ప్రపంచానికి ఒక అందమైన బహుమతిని, ఆశల పుష్పగుచ్ఛాన్ని అందించింది. ఈ పుష్పగుచ్ఛంలో, భారతీయులమైన మనకు ప్రజాస్వామ్యంపై అచంచలమైన నమ్మకం ఉంది, ఈ పుష్పగుచ్ఛంలో, 21వ శతాబ్దానికి సాధికారతనిచ్చే సాంకేతికత, ఈ పుష్పగుచ్ఛంలో ఉంది, మన భారతీయుల స్వభావం, మన భారతీయుల ప్రతిభ. భారతీయులమైన మనం నివసించే బహు భాషా, బహుళ-సాంస్కృతిక వాతావరణం భారతదేశానికే కాదు ప్రపంచం మొత్తానికి గొప్ప శక్తి. ఈ బలం సంక్షోభ సమయాల్లో తన గురించి ఆలోచించడం మాత్రమే కాకుండా, మానవాళి ప్రయోజనాల కోసం పనిచేయడం కూడా నేర్పుతుంది. ఈ కరోనా సమయంలో, భారతదేశం, 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' అనే విజన్‌ని అనుసరించి, అనేక దేశాలకు అవసరమైన మందులు, వ్యాక్సిన్‌లు ఇవ్వడం ద్వారా కోట్లాది మంది ప్రాణాలను ఎలా కాపాడుతుందో మనం చూశాము. నేడు భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఫార్మా ఉత్పత్తిదారు; ఇది ప్రపంచానికి ఫార్మసీ. ఈరోజు, ఆరోగ్య నిపుణులు మరియు వైద్యులు తమ సున్నితత్వం మరియు నైపుణ్యం ద్వారా అందరి నమ్మకాన్ని గెలుచుకుంటున్న ప్రపంచంలోని దేశాలలో భారతదేశం ఒకటి.

సంక్షోభ సమయాల్లో సున్నితత్వం పరీక్షించబడుతుంది, అయితే ఈ సమయంలో భారతదేశం యొక్క బలం మొత్తం ప్రపంచానికి ఒక ఉదాహరణ. ఈ సంక్షోభ సమయంలో, భారతదేశ ఐటీ రంగం 24 గంటలు పని చేయడం ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలను చాలా కష్టాల నుండి రక్షించింది. నేడు భారతదేశం ప్రపంచానికి రికార్డు స్థాయిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను పంపుతోంది. భారతదేశంలో 50 లక్షల మందికి పైగా సాఫ్ట్‌వేర్ డెవలపర్లు పనిచేస్తున్నారు. నేడు ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో యునికార్న్‌లను కలిగి ఉన్న దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. గత 6 నెలల్లో 10 వేలకు పైగా స్టార్టప్‌లు నమోదు అయ్యాయి. నేడు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, సురక్షితమైన మరియు విజయవంతమైన డిజిటల్ చెల్లింపుల వేదికను కలిగి ఉంది. గత నెలలోనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఇండియాలో ఈ మాధ్యమం ద్వారా 4.4 బిలియన్ల లావాదేవీలు జరిగాయి.

అనేక సంవత్సరాలుగా భారతదేశం అభివృద్ధి చేసిన, అవలంబించిన డిజిటల్ మౌలిక సదుపాయాలు నేడు భారతదేశానికి అతిపెద్ద శక్తిగా మారాయి. కరోనా ఇన్ఫెక్షన్‌ల ట్రాకింగ్ కోసం ఆరోగ్య-సేతుయాప్, టీకా కోసం కో విన్ పోర్టల్ వంటి సాంకేతిక పరిష్కారాలు భారతదేశానికి గర్వకారణం. భారతదేశ కో-విన్ పోర్టల్‌లో స్లాట్ బుకింగ్ నుండి సర్టిఫికేట్ ఉత్పత్తి వరకు, ఆన్‌లైన్ సిస్టమ్ పెద్ద దేశాల ప్రజల దృష్టిని కూడా ఆకర్షించింది.

ఒకప్పుడు భారతదేశం లైసెన్స్ రాజ్ తో గుర్తించబడింది మరియు చాలా విషయాలు ప్రభుత్వం నియంత్రణలో ఉన్నాయి. ఆ రోజుల్లో భారతదేశంలో వ్యాపారం చేయడానికి ఉన్న సవాళ్లను నేను అర్థం చేసుకున్నాను. మేము నిరంతరం అన్ని సవాళ్లను అధిగమించడానికి ప్రయత్నిస్తున్నాము. నేడు భారతదేశం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహిస్తోంది, ప్రభుత్వ జోక్యాన్ని కనిష్టం చేస్తోంది. భారతదేశం తన కార్పొరేట్ పన్నును సరళీకృతం చేయడం మరియు తగ్గించడం ద్వారా ప్రపంచంలోఅత్యంత పోటీగా చేసింది. గత ఏడాది మాత్రమే, మేము 25 వేలకు పైగా సమ్మతి వహించడాన్ని తొలగించాము. రెట్రోస్పెక్టివ్ పన్నులు వంటి చర్యలను సంస్కరించడం ద్వారా భారతదేశం వ్యాపార సమాజం యొక్క విశ్వాసాన్ని తిరిగి పొందింది. డ్రోన్లు, స్పేస్, జియో-స్పేషియల్ మ్యాపింగ్ వంటి అనేక రంగాలను కూడా భారతదేశం డీరెగ్యులేట్ చేసింది. ఐటి రంగం మరియు బిపిఒకు సంబంధించిన కాలం చెల్లిన టెలికామ్ నిబంధనలలో భారతదేశం ప్రధాన సంస్కరణలు చేసింది.

ప్రపంచ సరఫరా-గొలుసులలో ప్రపంచానికి విశ్వసనీయ భాగస్వామిగా ఉండటానికి భారతదేశం కట్టుబడి ఉంది. మేము అనేక దేశాలతో స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందాలకు మార్గాలను రూపొందిస్తున్నాము. భారతీయులలో కొత్త సాంకేతికతను అవలంబించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న వ్యవస్థాపక స్ఫూర్తి మన ప్రపంచ భాగస్వాములలో ప్రతి ఒక్కరికి కొత్త శక్తిని అందించగలదు.

కాబట్టి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం. భారతీయ యువతలో వ్యవస్థాపకత నేడు కొత్త ఎత్తులో ఉంది. 2014లో భారతదేశంలో కొన్ని వందల నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయి. అదే సమయంలో, వారి సంఖ్య నేడు 60 వేలు దాటింది. ఇది 80 కంటే ఎక్కువ యునికార్న్‌లను కలిగి ఉంది, వాటిలో 40 కంటే ఎక్కువ 2021లోనే తయారు చేయబడ్డాయి. ప్రపంచ వేదికపై మాజీ-పాట్ భారతీయులు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నట్లే, అదే విధంగా భారతీయ యువత పూర్తిగా సిద్ధంగా ఉన్నారు, భారతదేశంలోని మీ అందరి వ్యాపారానికి కొత్త ఎత్తులు వేయడానికి సిద్ధంగా ఉన్నారు.

లోతైన ఆర్థిక సంస్కరణలకు భారతదేశం యొక్క నిబద్ధత భారతదేశాన్ని నేడు పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చడానికి మరొక ప్రధాన కారణం. కరోనా కాలంలో, ప్రపంచం క్వాంటిటేటివ్ ఈజింగ్ ప్రోగ్రామ్ వంటి జోక్యాలపై దృష్టి సారించినప్పుడు, భారతదేశం సంస్కరణలకు మార్గం సుగమం చేసింది. డిజిటల్ మరియు ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించే అతిపెద్ద ప్రాజెక్ట్‌లు కరోనా యుగంలోనే అపూర్వమైన ఊపందుకున్నాయి. దేశంలోని 6 లక్షలకు పైగా గ్రామాలు ఆప్టికల్ ఫైబర్‌తో అనుసంధానించబడుతున్నాయి. ముఖ్యంగా కనెక్టివిటీకి సంబంధించిన మౌలిక సదుపాయాలపై. 3 ట్రిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నారు. అసెట్ మానిటైజేషన్ వంటి వినూత్న ఫైనాన్సింగ్ టూల్స్ ద్వారా వి80 బిలియన్లను ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భారతదేశం కూడా అభివృద్ధి కోసం ప్రతి వాటాదారుని ఒకే వేదికపైకి తీసుకురావడానికి గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ జాతీయ మాస్టర్ ప్లాన్ కింద, సమగ్ర పద్ధతిలో మౌలిక సదుపాయాల ప్రణాళిక, అభివృద్ధి మరియు అమలుపై పని జరుగుతుంది. ఇది అతుకులు లేని కనెక్టివిటీ మరియు వస్తువులు, వ్యక్తులు మరియు సేవల కదలికకు కొత్త ఊపు తెస్తుంది.

స్వావలంబన మార్గాన్ని అనుసరిస్తున్నప్పుడు, భారతదేశం దృష్టి ప్రక్రియలను సులభతరం చేయడంపై మాత్రమే కాకుండా, పెట్టుబడి మరియు ఉత్పత్తిని ప్రోత్సహించడంపై కూడా ఉంది. ఈ విధానంతో, నేడు, 14 రంగాలలో వి26 బిలియన్ల విలువైన ఉత్పత్తి లింక్డ్ ప్రోత్సాహక పథకాలు అమలు చేయబడ్డాయి. ఫ్యాబ్, చిప్ మరియు డిస్‌ప్లే పరిశ్రమను నిర్మించడానికి వి10 బిలియన్ల ప్రోత్సాహక ప్రణాళిక ప్రపంచ సరఫరా గొలుసును సాఫీగా చేయడంలో మా నిబద్ధతకు నిదర్శనం. మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ అనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం. టెలికాం, ఇన్సూరెన్స్, డిఫెన్స్, ఏరోస్పేస్‌తో పాటు ఇప్పుడు సెమీకండక్టర్ల రంగంలో కూడా భారతదేశంలో అపరిమితమైన అవకాశాలు ఉన్నాయి.

ఈ రోజు భార త దేశం ప్ర స్తుత ?నికి సంబంధించి నిర్ణ యాలు తీసుకుంటూ, వ చ్చే 25 ఏళ్ల ల క్ష్యాల కు సంబంధించి నిర్ణ యాలు తీసుకుంటూ విధానాల ను రూపొందిస్తోంది. ఈ కాలానికి భార త దేశం అధిక వృద్ధి, సంక్షేమం, స్వస్థతల సమన్వయానికి లక్ష్యాలను నిర్దేశించింది. ఈ ఎదుగుదల కాలం కూడా ఆకుపచ్చగా ఉంటుంది, ఇది శుభ్రంగా ఉంటుంది, ఇది స్థిరంగా ఉంటుంది, ఇది కూడా విశ్వసనీయంగా ఉంటుంది. పెద్ద కట్టుబాట్లు చేయడం మరియు ప్రపంచ శ్రేయస్సు కోసం వారికి అనుగుణంగా జీవించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, మేము 2070 నాటికి నికర సున్నా లక్ష్యాన్ని కూడా నిర్దేశించాము. ప్రపంచ జనాభాలో 17 శాతం ఉన్న భారతదేశం 5 శాతం, గ్లోబల్ కార్బన్ ఎమిషన్ లో 5 శాతం మాత్రమే దోహదపడవచ్చు, కానీ వాతావరణ సవాలును పరిష్కరించడానికి మా నిబద్ధత 100 శాతం. వాతావరణ అనుసరణ కోసం విపత్తు-స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కోసం అంతర్జాతీయ సౌర కూటమి మరియు సంకీర్ణం వంటి కార్యక్రమాలు దీనికి రుజువు. గత సంవత్సరాల కృషి ఫలితంగా, నేడు మన ఎనర్జీ మిక్స్ లో 40% శిలాజేతర ఇంధన వనరుల నుండి వస్తోంది. వారి లక్ష్యానికి 9 సంవత్సరాల ముందు పారిస్ లో భారతదేశం చేసిన వాగ్దానాలను మేము ఇప్పటికే సాధించాము.

ఈ ప్రయత్నాల మధ్య మన జీవనశైలి కూడా వాతావరణానికి పెద్ద సవాల్ అని గుర్తించాలి. 'త్రో ఎవే' సంస్కృతి మరియు వినియోగదారులవాదం వాతావరణ సవాలును మరింత తీవ్రంగా మార్చాయి. నేటి 'టేక్-మేక్-యూజ్-డిస్పోజ్', ఆర్థిక వ్యవస్థను వృత్తాకార ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా మార్చడం చాలా ముఖ్యం. నేను ఆూఖ-26లో చర్చించిన మిషన్ లైఫ్ ఆలోచనలో అదే స్ఫూర్తి ఉంది. లైఫ్ - అంటే పర్యావరణం కోసం జీవనశైలి, అటువంటి స్థితిస్థాపకమైన మరియు స్థిరమైన జీవనశైలి యొక్క దృష్టి, ఇది వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడమే కాకుండా భవిష్యత్ అనూహ్య సవాళ్లతో కూడా ఉపయోగపడుతుంది. అందువల్ల, మిషన్ లైఫ్‌ను ప్రపంచ ప్రజా ఉద్యమంగా మార్చడం చాలా ముఖ్యం. ఖ-3 'ప్రో ప్లానెట్ పీపుల్'కి ఒఎఈఇ వంటి ప్రజా భాగస్వామ్య ప్రచారాన్ని పెద్ద పునాదిగా మార్చవచ్చు.

ఈ రోజు, 2022 ప్రారంభంలో, దావోస్‌లో మనం ఈ మేధోమథనం చేస్తున్నప్పుడు, మరికొన్ని సవాళ్ల గురించి తెలుసుకోవడం భారతదేశం కూడా తన బాధ్యతగా భావిస్తుంది. నేడు, ప్రపంచ క్రమంలో మార్పుతో, ప్రపంచ కుటుంబంగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా పెరుగుతున్నాయి. వీటిని ఎదుర్కోవడానికి, ప్రతి దేశం, ప్రతి గ్లోబల్ ఏజెన్సీ ద్వారా సామూహిక మరియు సమకాలీకరించబడిన చర్య అవసరం. ఈ సరఫరా గొలుసు అంతరాయాలు, ద్రవ్యోల్బణం మరియు వాతావరణ మార్పులు వీటికి ఉదాహరణలు. మరొక ఉదాహరణ క్రిప్టోకరెన్సీ. దానితో అనుబంధించబడిన సాంకేతికత రకం, ఒకే దేశం తీసుకునే నిర్ణయాలు దాని సవాళ్లను ఎదుర్కోవటానికి సరిపోవు. మనలో కూడా అలాంటి ఆలోచన ఉండాలి. కానీ నేడు ప్రపంచ దృష్టాంతాన్ని పరిశీలిస్తే, కొత్త ప్రపంచ క్రమం మరియు కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి బహుపాక్షిక సంస్థలు సిద్ధంగా ఉన్నాయా అనేది ప్రశ్న, ఆ సామర్థ్యం మిగిలి ఉందా? ఈ సంస్థలు ఏర్పాటయ్యాక.. కాబట్టి పరిస్థితి భిన్నంగా ఉంది. నేడు పరిస్థితులు వేరు. అందువల్ల, ఈ సంస్థలలో సంస్కరణలను నొక్కి చెప్పడం ప్రతి ప్రజాస్వామ్య దేశం యొక్క బాధ్యత, తద్వారా అవి వర్తమాన మరియు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవటానికి వీలు కల్పిస్తాయి. దావోస్‌లో జరిగే చర్చల్లో ఈ దిశగా సానుకూల సంభాషణ ఉంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.

కొత్త సవాళ్ల మధ్య, నేడు ప్రపంచానికి కొత్త మార్గాలు కావాలి, కొత్త తీర్మానాలు కావాలి. నేడు ప్రపంచంలోని ప్రతి దేశానికి గతంలో కంటే పరస్పర సహకారం అవసరం. ఇది మంచి భవిష్యత్తుకు మార్గం. దావోస్‌లో జరుగుతున్న ఈ చర్చ ఈ సెంటిమెంట్‌ను విస్తృతం చేస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. మరోసారి, మీ అందరినీ వర్చువల్‌గా కలిసే అవకాశం నాకు లభించింది, మీ అందరికీ చాలా ధన్యవాదాలు!

నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్ సిజిజి), భారత ప్రభుత్వం , నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్

న్యూఢిల్లీ, జనవరి 18:సమ్మిళిత సుపరిపాలనను ప్రోత్సహించడానికి, స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి- నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్ సిజిజి), భారత ప్రభుత్వం , నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ పంచాయితీ రాజ్ (ఎన్ ఐఆర్ డి డ పిఆర్), హైదరాబాద్ మధ్య సోమవారం, 17 జనవరి 22 న అవగాహన ఒప్పందం (ఎంఒయు) పై సంతకాలు జరిగాయి.

అన్ని కార్యక్రమాలు , పథకాలలో మెరుగైన సుపరిపాలన యంత్రాంగాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఈ రెండు జాతీయ సంస్థల బలాలను పొందడం ద్వారా విభిన్న సహకార కార్యకలాపాలపై దృష్టి సారించడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం.

పంచాయితీ రాజ్ సంస్థలు (ఇనిస్టిట్యూషన్స్) (పిఆర్ఐలు) తో సహా ప్రభుత్వ అన్ని స్థాయిల్లో విజ్ఞాన మార్పిడి, నిర్వాహకులు సామర్థ్య పెంపుదల చేపట్టడానికి రెండు సంస్థలు అంగీకరించాయి.

ఈ ఎమ్ఒయు సుపరిపాలన సూత్రాలను నిజమైన స్ఫూర్తితో అన్వయించడానికి సహాయపడటమే కాకుండా, గ్రామీణ సమాజాలకు ప్రయోజనం చేకూర్చే సేవలను అందించడానికి ఉద్దేశించిన రీతిలో ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత , జవాబుదారీతనం వరంగా వాటి సమర్థవంతమైన అమలుకు కూడా దోహదపడుతుంది. పంచాయితీ స్థాయిలో ఇ-గవర్నెన్స్ ను వినియోగించడం, పంచాయితీ స్థాయిలో సుపరిపాలన నమూనాలను డాక్యుమెంట్ చేయడం, ఫారాలను సరళీకృతం చేయడం , గ్రామీణ పాలన ఉత్తమ విధానాలతో సహా అనేక కీలక పరస్పర ప్రయోజనకర ప్రాంతాలను చర్య తీసుకోదగిన అంశాలుగా గుర్తించారు.

పంచాయతీ స్థాయిలో గ్రామీణ పాలన సూచిక బెంచ్ మార్క్ ను గుర్తించాలని ఎన్ సి జి జి సూచించింది.

అవగాహనా ఒప్పందం పై సంతకాల కార్యక్రమం లో -పరిపాలనా సంస్కరణలు ,ప్రజా ఫిర్యాదుల విభాగం కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాస్ (డిఎఆర్ అండ్ పిజి), భారత ప్రభుత్వం, డైరెక్టర్ జనరల్ ,నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్ సిజిజి) , డాక్టర్ జి నరేంద్ర కుమార్, డైరెక్టర్ జనరల్ (ఎన్ ఐ ఆర్ డిపిఆర్), అధికారుల బృందం - ప్రొఫెసర్ పూనమ్ సింగ్, డాక్టర్ ఎ.పి. సింగ్ ,డాక్టర్.బి ఎస్ బిష్ట్ సీనియర్ ఫ్యాకల్టి ఎన్ సిజిజి మరియు శ్రీ శశి భూషణ్, ఎన్ సిజిజి కి చెందిన డాక్టర్ .ః ఎస్. బిష్ట్ సీనియర్ అధ్యాపకులు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్, డాక్టర్ పార్థ ప్రతిమ్ సాహు, ఎన్ ఐఆర్ డిపిఆర్ నుండి ఫ్యాకల్టి డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకుంటాం - వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 18: : మిర్చి పంట రైతులను ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అకాల వర్షంతో మిర్చి,పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని భూపాలపల్లి శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి, వారి సతీమణివరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ గండ్ర జ్యోతి రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ,రైతు బంధు రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ,ఎంపీ లు దయాకర్, కవిత, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు చల్లా ధర్మా రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డిల బృందంతో పాటు గండ్ర దంపతులు కలిసి జయశంకర్ జిల్లా రేగొండ మండలం, చెన్నపూర్ గ్రామంలో అకాల వర్షం తో దెబ్బతిన్న మిర్చి, పత్తి పంటలను పరిశీలించి, రైతులకు జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం ద్వారా అందాల్సిన నష్టపరిహారాన్ని అందజేస్తామని తెలిపారు. రైతులను ధైర్యంగా ఉండమని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ,జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, జడ్పీ వైస్ చైర్పర్సన్, భూపాలపల్లి నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకు లు,కార్యకర్తలు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండున్నర కిలోల నువ్వుల నూనె తాగి దైవభక్తిని చాటుకున్న ఆదివాసీ మహిళ

ఆదిలాబాద్, జనవరి 18:: దైవభక్తి, పాపభీతి మెండుగా ఉండే ఆదివాసులు తమ ఇష్ట దైవాలను ఎంతో నిష్ఠతో కోలుసుకొంటారు. తమ సంస్కృతి సంప్రదాయాలను కంటికి రెప్పల్లా కాపాడుకొంటున్నారు. పాచ్చాత్య సంస్కృతి నీలి నీడలు అడవి ఒడిలోకి అడుగుపెట్టినా ఆదివాసీ సంస్కృతి కల్తీ లేకుండా సాగుతుంది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో కొలువై ఉన్న గోండుల్లోని తొడసం తెగ ఆరాధ్య దైవం ఖందేవునికి సోమవారం రాత్రి తొడసం వంశీయులు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. మంగళవారం విశ్వశాంతిని కోరుకొంటూ ఆద

తండ్రి బాటలో తనయుడు చెన్నమనేని వికాస్ రావు

28 వ వార్డు లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం2 లక్షల 10 వేల రూపాయల చెక్కును కౌన్సిలర్ కుఅందజేసిన చెన్నమనేని వికాస్ రావు

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి):మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్రావు బాటలో ఆయన తనయుడు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ప్రతిమ మీ ముంగిట్లో అనే నినాదంతో ప్రతిమ ఫౌండేషన్ అద్వర్యం లో ఎన్నో సేవకార్యక్రమాలుచేస్తున్నారు.ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ క్రమంలో వేములవాడ పట్టణం 28 వ వార్డ్ కౌన్సిలర్ ఐన ప్రతాప హిమబిందు గత నెల ఉచిత వాటర్ ప్లాంట్ కొరకు అభ్యర్థన పత్రం అందజేయగా దానికి సానుకూలంగా స్పందించి ఉచిత వాటర్ ప్లాంట్ కోసం అవసరం అయ్యే మొత్తం 2,10,000/- రూ చెక్ ను మంగళవారం 28 వ వార్డు కౌన్సిలర్ హిమబిందు ప్రతాప రామకృష్ణ కు డాక్టర్ చెన్నమనేని వికాస్ మరియు డాక్టర్ చెన్నమనేని దీప అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , వేములవాడ 28 వార్డ్ కౌన్సిలర్ ప్రతాప హిమబిందు ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డ్స్ కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించిన తోటి హోమ్ గార్డ్స్.

-హోమ్ గార్డ్స్ ని అభినదించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా లో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన హోమ్ గార్డ్స్ పడల రవీందర్ కుటుంబానికి తోటి హోంగార్డ్ లు తమ ఒక రోజు వేతనం రూ . 1,60,000 మరియు హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 20,000 అలాగే గోలి సురేందర్ రెడ్డి కుటుంబానికి తోటి హోమ్ గార్డ్స్ వారి ఒక రోజు వేతనం రూ .1,64,000 మరియు హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 20,000/- రూపాయలు వారి కుటుంబా సభ్యులకు మంగళవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

ఇందులో హోంగార్డ్ ఇంచార్జ్ ఆర్.ఐ యాదగిరి, హోమ్ గార్డ్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ రవిందర్ పి.ఎల్. సి భాషూ,దేవరాజ్, నర్సయ్య,రవీందర్,పౌర్ణమి, రవీందర్,సురేందర్ కుంటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జియోఇన్నోవేషన్' ఎస్రీ ఇండియా ఎ జి ఎన్ ఐ ఐతో భాగస్వామ్యం

హైదరాబాద్, జనవరి 18:: దేశంలోని ప్రముఖ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన ఎస్రీ ఇండియా, ఈరోజు ఎ జి ఎన్ ఐ ఐ (ఇన్వెస్ట్ ఇండియా) భాగస్వామ్యంతో స్టార్టప్‌ప్రెన్యూర్స్ కోసం యాక్సిలరేషన్ ప్లాట్‌ఫారమ్ అయిన జియోఇన్నోవేషన్ 2022ని ప్రకటించింది. జియోఇన్నోవేషన్ ప్రోగ్రామ్ కొత్త వ్యాపారాలను నిర్మించడానికి స్టార్టప్‌లు లొకేషన్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది. జియోస్పేషియల్ "అర్థ" నివేదిక ప్రకారం, భారతదేశ భౌగోళిక ఆర్థిక వ్యవస్థ 12.8% సిఎజిఆర్‌తో 2025 నాటికి 63,100 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. భారతదేశంలో జిఐఎస్ పర్యావరణ వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలుగా క్రమంగా పెరుగుతోంది. అదనంగా, జియోస్పేషియల్ డేటా యొక్క సరళీకరణ, కొత్త డ్రోన్ విధానం వంటి ఇటీవలి ప్రభుత్వ విధానాలు కొత్త జియో-ప్రారంభించబడిన యుగానికి పునాది వేసాయి, ఇది స్టార్టప్‌లకు భారీ అవకాశాన్ని తెరుస్తోంది. జియో ఇన్నోవేషన్ 2022 మూడు దశలుగా విభజించబడింది. ఈ సందర్భంగా, ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ మాట్లాడుతూ, జిఐఎస్ టెక్నాలజీ, డేటా సహాయంతో, స్టార్ట్-అప్‌లు క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే పరిష్కారాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకోవచ్చని, ధైర్యమైన పరివర్తనలు చేయడానికి ఇది సరైన సమయం. ఎ జి ఎన్ ఐ ఐతో ఈ భాగస్వామ్యంతో, దేశంలోని ప్రతి స్టార్టప్‌కు లొకేషన్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అందుబాటులో ఉంచాలని దాని స్థాయి స్వీకరణకు మార్గం సుగమం చేయాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలోని స్టార్టప్ కమ్యూనిటీలోని ప్రకాశవంతమైన ప్రతిభావంతులను మ్యాపింగ్ లొకేషన్ ఇంటెలిజెన్స్ యొక్క శక్తిని ఉపయోగించి ప్రత్యేక వ్యాపారాలను నిర్మించడానికి వీలు కల్పిస్తుంది. వ్యవసాయం, హెల్త్‌కేర్, సెక్యూరిటీ, స్మార్ట్ సిటీలు, వాటర్ మేనేజ్‌మెంట్, యుటిలిటీస్, రిటైల్, బిఎఫ్ఎస్ఐ వంటి రంగాలలో పని చేస్తున్న స్టార్టప్‌లు ఈ కార్యక్రమం నుండి ప్రయోజనం పొందగలుగుతాయి. రాహుల్ నాయర్ - హెడ్, ఎ జి ఎన్ ఐ ఐ మిషన్, "ఎ జి ఎన్ ఐ ఐతి జియోఇన్నోవేషన్ 2022లో ఇఎస్ఆర్ ఐ భాగస్వామిగా ఉండటానికి సంతోషిస్తున్నాము. ఈ ప్రత్యేకమైన ప్రోగ్రామ్ వారి స్వంత ఐపిని సృష్టించాలని చూస్తున్న స్టార్టప్‌లు లొకేషన్ ఇంటెలిజెన్స్‌ను జోడించగలదని మరియు వారి సమర్పణను జియో-ఎనేబుల్ చేయగలదని నిర్ధారిస్తుంది. జియోస్పేషియల్ డేటా రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ల యొక్క ప్రభుత్వం సరళీకరణ భారతదేశం యొక్క ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను - ఈ కీలకమైన డేటా ఆస్తికి భారతీయ ఆవిష్కర్తల ప్రాప్యతను ప్రజాస్వామ్యం చేస్తుందన్నారు . ఈ పర్యావరణ వ్యవస్థలో, టెక్నాలజీ నేతృత్వంలోని స్టార్ట్-అప్‌లు దాదాపు 9000+ స్టార్ట్-అప్‌లకు రెట్టింపు అయ్యాయి మరియు 2021లో 1600 కొత్త టెక్ స్టార్ట్-అప్‌లు ఉద్భవించాయి.యువర్‌నెస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫండ్ మేనేజర్ గిరీష్ శివాని మాట్లాడుతూ, "మేము 2022లో ప్రవేశించి, భారతీయ స్టార్ట్-అప్‌లకు ఒక బెంచ్‌మార్క్ ఇయర్‌ని అనుసరిస్తున్నందున, జియోఇన్నోవేషన్‌లో భాగం కావడానికి మేము చాలా సంతోషిస్తున్నాము అని అన్నారు. ప్రారంభ దశ సాంకేతిక మద్దతును అందించడానికి స్టార్ట్-అప్‌లతో ఎస్రీ ఇండియా చురుకుగా పని చేస్తుంది.

దేశంలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి కేంద్రం రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం: శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, జనవరి 18:దేశంలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అవసరమని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితీష్ గడ్కరీ అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాల్లో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని శ్రీ గడ్కరీ పేర్కొన్నారు. రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సోమవారం ఏర్పాటు చేసిన " పీఎం -గతి శక్తి" దక్షిణ భారత సదస్సును శ్రీ గడ్కరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ గడ్కరీ అభివృద్ధి సాధనకు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం మధ్య అవగాహన, సహకారం మరింత పెరగాలని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సలహాలు, సూచనలు అందించాలని శ్రీ గడ్కరీ కోరారు.

సదస్సులో మాట్లాడిన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బి.ఎస్.బొమ్మై ప్రధాన మెగా ప్రాజెక్టులను అమలు చేసే అంశంలో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకుకేంద్రం త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నిబంధనలను సడలించాలని అన్నారు.

సదస్సులో పాల్గొన్న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ (శ్రీమతి) తమిళిసై సౌందర్ రాజన్ మల్టీ మోడల్ రవాణా వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మల్టీ మోడల్ రవాణా వ్యవస్థ వల్ల ప్రజలు, వస్తువులను వేగంగా రవాణా చేసేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. రంగసామి సూచించారు. పుదుచ్చేరి వచ్చే పర్యాటకులకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్, హెలిప్యాడ్ సేవలు మరియు విమానాశ్రయ సౌకర్యాలను కల్పించాలని ఆయన కోరారు.దేశంలో మల్టీ-మోడల్ రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో " పీఎం-గతి శక్తి" ప్రాజెక్టును అమలు చేస్తున్నామని కేంద్ర రహదారి రవాణా, పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్(రిటైర్డ్) డాక్టర్ వి.కే,సింగ్ వివరించారు.

బలీయమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాల్లో తమ రాష్ట్రం తన వంతు పాత్ర పోషిస్తుందని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి శ్రీ ఎం .గౌతమ్ రెడ్డి అన్నారు. దేశంలో అతి పెద్ద తీర ప్రాంతాన్ని కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ దేశ ఆర్థికాభివృద్ధికి సహకరిస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో రవాణా వ్యయం ఎక్కువగా ఉందని అన్నారు. రవాణా వ్యయం జీడీపీ ప్రపంచ సగటు 8 శాతం ఉండగా భారతదేశంలో ఈ వ్యయం జీడీపీ లో 15%వరకు ఉందని ఆయన వివరించారు. రవాణా వ్యయం తగ్గించేందుకు ప్రధానమంత్రి చేస్తున్న ప్రయత్నాలు "పీఎం-గతి శక్తి" ప్రాజెక్ట్ తో ఫలిస్తాయని శ్రీ గౌతమ్ రెడ్డి అన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో మౌలిక వసతుల రంగం ప్రధాన పునాదిగా ఉంటుందని కేరళ ప్రజా పనులు, పర్యాటక శాఖ మంత్రి శ్రీ పి.ఏ. మహమ్మద్ రియాస్ అన్నారు. మౌలిక రంగం బలంగా ఉన్నప్పుడు ఆర్థిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మల్టీ-మోడల్ రవాణా వ్యవస్థ అభివృద్ధికి కేరళ అనువైన ప్రాంతంగా ఉంటుందని శ్రీ మహమ్మద్ రియాస్ అన్నారు.

జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు తమ రాష్ట్రానికి కేంద్రం నుంచి తగినంత సహకారం అందిందని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీ కే.టి. రామారావు అన్నారు. రైల్వే మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు సహకారం అందించాలని శ్రీ రామారావు కోరారు.

రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాష్ట్ర స్థాయిలో సంస్థాగత సౌకర్యాల కల్పనకు దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించేందుకు సదస్సును ఏర్పాటు చేశామని చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖల అధికారులకు పథకం లక్ష్యాలపై అవగాహన కల్పించి, పథకం అమలుకు వారిని సిద్ధం చేస్తామని పేర్కొన్నారు.

సదస్సులో అండమాన్ నికోబార్దీవులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, మహారాష్ట్ర, పుదుచ్చేరి, తమిళనాడు మరియు తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. పథకం వివిధ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సంబంధిత వర్గాలకు చెందిన ప్రతినిధులు చర్చలు జరిపారు. అధికారులు మరియు వాటాదారులతో కూడిన ఈ కార్యక్రమం యొక్క వివిధ అంశాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. ఇంతవరకు సాధించిన విజయాలు, రవాణా రంగ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అమలు చేయనున్న కార్యాచరణపై సదస్సులో పాల్గొన్న రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు ప్రదర్శన ఇచ్చాయి.

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్ పర్సన్ శ్రీమతి అల్కా ఉపాధ్యాయ అధ్యక్షతన ' పీఎం-గతి శక్తి అమలుకు కార్యాచరణ' అనే అంశంపై జరిగిన చర్చలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సభ్యుడు శ్రీ ఆర్.కే.పాండే ప్రసంగించారు. సదస్సులో పాల్గొన్న రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు సలహాలు సూచనలు అందించి తమ అభిప్రాయాలను వివరించారు. వీటిలో కొన్ని ముఖ్యమైన అంశాలను శ్రీమతి అల్కా ఉపాధ్యాయ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

సదస్సులో భాగంగా నిర్వహించిన సాంకేతిక సదస్సులో భాస్కరాచార్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో-ఇన్ఫర్మేటిక్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ టి,పి. సింగ్ ప్రసంగించారు.

రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అమిత్ కుమార్ ఘోష్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన సదస్సులో పారిశ్రామిక అభివృద్ధి, మల్టీ మోడల్ రవాణా వ్యవస్థ, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి, రవాణా రంగ అభివృద్ధికి గల అవకాశాలను సదస్సులో పాల్గొన్న 8 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు వివరించారు. రవాణా రంగ మౌలిక సదుపాయాల అభివృద్ధి , వివిధ రవాణా వ్యవస్థలు తదితర అంశాలను సదస్సులో చర్చించారు.

పంట దెబ్బతిన్న గ్రామాల్లో మంత్రుల బృందం పర్యటన

వరంగల్, జనవరి 18:ఇటీవల కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలను మంగళవారం మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల బృందం పరిశీలించింది. పంట నష్టంపై సీఎం కేసీఆర్ సూచనల మేరకు ఇనాళ పరకాల మండలంలోని నాగారం, మల్లక్కపేట గ్రామాల్లో వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నాగారం గ్రామంలో దెబ్బతిన్న మిర్చి తోటను, మల్లక్కపేట లో మిర్చి తోటను పరిశీలించారు. నష్ట పరిహారం అందిస్తామని రైతులకు చెప్పారు. మంత్రుల వెంట వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. పంట నష్టాన్ని అంచనా తర్వాత సీఎంకు అధికారులు నివేదిక అందజేయనున్నారు.

సర్పంచ్ పదవికి వేలం.. 44.10 లక్షలకు బిడ్డింగ్ చేసి సొంతం చేసుకున్న కాంట్రాక్టర్

ఒడిశా.జనవరి 18:గ్రామ సర్పంచ్ పదవికి వేలం వేయడం చాలా గ్రామాల్లో జరుగుతుంది. కానీ, అది ఒకటి రెండు లక్షలు, పది లక్షల లోపు మాత్రమే జరగడం మనకు తెలుసు. కానీ ఓ పంచాయతీ సర్పంచ్ పదవికి ఏకంగా 44.10లక్షలు బిడ్ చేసి ఆ పోస్టు దక్కించుకున్నాడో కాంట్రాక్టర్. ఇది ఒడిశా రాష్ట్రంలో జరిగింది. కాగా, దీనిపై స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎంక్వైరీ చేస్తోంది.

ఒడిశాలో పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే బలంగిర్ జిల్లాలోని మారుమూల గ్రామ పంచాయతీకి ఫుల్ డిమాండ్ ఉంది. అక్కడి సర్పంచ్ పదవిని రూ.44.10 లక్షలకు వేలం పాటలో గెలుచుకున్నాడు ఓ వ్యక్తి. సోమవారం అక్కడ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా, ఒడిశాలో మూడు అంచెల పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి 16 నుంచి 24 వరకు ఐదు దశల్లో జరగనున్నాయి. ఫిబ్రవరి 26, 27, 28 తేదీల్లో ఫలితాలు వెల్లడికానున్నాయి.

బలంగిర్ జిల్లాలోని పుయింతలా బ్లాక్‌లోని బిలాయిసర్డ పంచాయతీలో మొన్న జరిగిన గ్రామసభ సమావేశంలో బిలాయిసర్డ, బందనకట , కసుర్‌పలి 3 గ్రామాలకు చెందిన కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తలతో సహా ప్రముఖుల సమక్షంలో వేలం జరిగింది. కాగా, నిన్న రాష్ట్రంలో సర్పంచ్‌లు, సమితి సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యుల పదవులకు నామినేషన్ పత్రాల దాఖలు ప్రక్రియ ప్రారంభం కాగానే ఈఊరి సర్పంచ్ కోసం వేలం వేసే ప్రక్రియ తెరపైకి వచ్చింది.

తొలుత నలుగురు అభ్యర్థులు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనగా ఒక బిడ్డర్ రూ.21 లక్షలు కోట్ చేసి కాల్ ప్రారంభించాడు. దీంతో బిడ్డింగ్లో పాల్గొనాల్సిన వారిలో ఇద్దరు విరమించుకున్నారు. చివరగా సర్పంచ్ అభ్యర్థి సుశాంత్ కుమార్ ఛత్రియా, వృత్తిరీత్యా కాంట్రాక్టర్ తను 44, 10,000 రూపాయలతో అత్యధిక బిడ్డర్‌గా నిలిచాడు. జగన్నాథ ఆలయ అభివృద్ధికి మరో రూ. 44,000 విరాళం ఇస్తానని అదే మొత్తాన్ని రెండు రోజుల్లో చెల్లిస్తానని చత్రియా హామీ ఇచ్చాడు.

కరోనా విస్తరిస్తున్నందున అందరు అప్రమత్తంగా ఉండాలి..!

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ .

మెదక్, జనవరి 18, (నేటి నిజం ప్రతినిధి) ఓమిక్రాన్ వేరియంట్ రూపంలో కరోనా విస్తరిస్తున్నందున అందరు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం

లో మెప్మా రిసోర్స్ పర్సన్స్ తో మెప్మా కార్యాకలాపాలు, బ్యాంక్ లింకేజీ, ప్రధాన మంత్రి స్వనిధి , హోమ్ కంపోస్ట్ తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత వంద శాతం కొవిడ్ టీకా వేశామని, రెండో విడత టీకాను ఈ నెలాఖరునాటికి అధిగమించుటకు కార్యాచరణతో ముందుకు పోతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మాస్కు ధరించడంతో పాటు, భౌతిక దూరం పాటించాలని, తరచు చేతులను శానిటైజ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెప్మా రిసోర్స్ పర్సన్లకు శానిటైజర్, మాస్కులు గల హైజెనిక్ కిట్లను ప్రతిమ సింగ్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాబార్డు ఏ.జి.ఏం. సెసిల్ తిమోతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వేణుగోపాల్ రావు, అర్బన్ డి.ఏం.సి. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిరా మేరీ, మెప్మాయా టి.ఏం.సి. సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సందేహాలను నివృత్తి చేసుకుంటూ ప్రజలసేవకు ముందుకుసాగాలి

అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్

కరీంనగర్ జనవరి 18: (నేటినిజం ప్రతినిధి): సందేహాలను నివృత్తిచేసుకుని, పోలీసులు ప్రజలకు సేవలందించేందుకు ముందుకుసాగాలని అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ అన్నారు. సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా వివిధ సమస్యల పరిష్కారంపై అవగాహన పెంపొందుతుందని, పోలీస్‌స్టేషన్‌లలోని వివిధ విభాగాల పనితీరుపై పూర్తిస్థాయిలో పట్టుసాధించాలని చెప్పారు.

మంగళవారం నాడు కమిషనరేట్‌కేంద్రంలో కమీషనరేట్‌వ్యాప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న అడ్మిన్ (పరిపాలన) అధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లలో వివిధ విభాగాల పనితీరును ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కారమార్గాల నిర్ణయంలో పరిపాలన అధికారుల పాత్రకీలకమైందన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన అన్నివర్గాల ప్రజలను మర్యాదపూర్వకంగా పలుకరించి, వేగవంతంగా సేవలందించడంలో తీసుకునే చర్యల ద్వారా పోలీస్‌శాఖ ప్రతిష్ఠ పెంపొందుతుందని తెలిపారు.

స్టేషన్లకు వచ్చిన ప్రజలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అధికారులు అందుబాటులోలేరనే సమాధానాలు ఇచ్చి తిప్పిపంపడంలాంటి చర్యలకు పాల్పడితే ఆయా సమయాల్లో విధుల్లోఉండే అధికారులపై శాఖాపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రస్తుతం నెలకుని ఉన్న విపత్కర పరిస్థితులలో తగుజాగ్రత్తలు తీసుకుని విధినిర్వాహణ కొనసాగించడంతోపాటు వైద్యులు సూచనలు పాటించాలని కోరారు. కుటుంబసభ్యులకు కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఐటిసెల్ ఇన్స్‌పెక్టర్ జయేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం: తెదేపా నాయకులు పులి రాంబాబు గౌడ్

ఘనంగా ఎన్టీఆర్ 26 వ వర్ధంతి వేడుకలు..

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి):టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని తెదేపా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి పులి రాంబాబు గౌడ్ అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ 26వ వర్ధంతి పురస్కరించుకొని తెదేపా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలుగు వారి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింప చేసిన నేత ఎన్‌టీఆర్ అన్నారు. తెలుగుదేశం ఆవిర్భావంతోనే తెలుగువారికి గుర్తింపు వచ్చిందని, అందుకు ఎన్‌టీఆర్ కారణమన్నారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్‌టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతినార్జించారన్నారు. తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసానికి, ఆత్మగౌరవానికి ఎన్‌టీఆర్ మారుపేరన్నారు. రాజకీయ పార్టీని ప్రారంభించి తొమ్మిది నెలల్లో అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్‌టీఆర్‌కు దక్కుతుందన్నారు. అణగారిన వర్గాలు, వెనుకబడిన వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని, ముఖ్యమంత్రిగా ఆయన పాలన ఎందరికో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడిన మహానేత ఎన్‌టీఆర్ ఎన్నటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమెందర్ గౌడ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్ లు రాష్ట్ర మైనార్టీ జిల్లా నాయకులు వలి మొహమ్మద్, ధర్మేందర్, సాయి, రాహుల్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

3 వ వార్డుల్లో 5 లక్షల రూపాయలతో సి సి రోడ్డు , డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల, జనవరి 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో విలీన గ్రామమైన 3 వ వార్డ్ లో మంగళవారం కౌన్సిలర్ నిమ్మ శెట్టి విజయ్ ఆధ్వర్యంలో ఎస్ సి ఎస్ పి సబ్ ప్లాన్ నిధులు ×5× లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కి ×మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ పట్టణానికి ఎస్ సి ఎస్ పి నిధులు ఒక కోటి 75 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని,దానిలో భాగంగానే రిజర్వేషన్ కాబడిన వార్డులకు అత్యధికంగా 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, ఇంతకు ముందే 3 వార్డులో ఎస్సీ ఎస్ పి నిధులు18 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని ఇంకా మిగిలిన పనుల కు కూడా నిధులు కేటాయిస్తూ పలు అభివృద్ధి పనులు చేస్తామని ×విలీన గ్రామాల అభివృద్ధి కోసం× ఇప్పటివరకు దాదాపు 80 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో వేములవాడ పట్టణానికి 20 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని,అతి త్వరలోనే మంత్రి కేటీఆర్ చేతుల మీదగా పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసుకొని ప్రతి ఒక్క వార్డులలో అభివృద్ధి పనులు చేస్తామని పట్టణ అభివృద్ధి ధ్యే